25 posts కు కూడ రెండవస్థానం ఇచ్చారు. ఇప్పుడు క్రొత్త G.O. ప్రకారం 9వ స్థానం ఇచ్చారు. ఇవ్వాళ immediateగా promotion రావలసిన హరిజనుడు ఎవరైన ఉన్నట్లయితే 9 ఏళ్ళవరకు వచ్చే పరిస్థితిలేదు. 9వ స్థానం రావాలంటే 9 ఏళ్ళు పడుతుంది. ఇంకా ఎన్నిఏళ్ళయినా పడుతుంది. ఈ reservations యొక్క కాలంకూడ 69 తో ఆఖరై పోతుంది. 1969 లో ఆఖరై పోయినతరువాత, హరిజనులు, గిరిజనులు అందరికి కూడ ఉద్యోగాల విషయంలో weightage చూశాము చాల బాగా చేశాము అని చెప్పుకోడానికి అస్కారం ఉన్నదా అనేది మాత్రమే ముఖ్యంగా నేను మనవిచేస్తున్నాను. సంజీవరెడ్డిగారు హరిజనులకు ఈ విషయంలో చాల అన్యాయం చేశారు. సంజీవయ్యగారు చేశారు కాబట్టి, తప్పకుండా తిరగతోడాలనే ఉద్దేశ్యంతో ఈ విషయంలో చేశారని నేను చెప్పక తప్పదని మీముందు పెడుతున్నాను. రెండవస్థానం హరిజనులకు గిరిజనులకు అని చెప్పినతరువాత 9 వ స్థానానికి ఎందుకు తీసుకువెళ్ళవలసివచ్చింది. ఏదైన న్యాయం ఉంటే, రెండోస్థానంలో వీళ్ళకురావలసియున్నది తీసివేస్తున్నాము. కాబట్టి next స్థానం అయినా ఇస్తే కొంత అర్థంఅయినా ఉన్నది. లేదు, backward people కాబట్టి వాళ్ళకు ముందు స్థానం ఇవ్వాలని ఉద్దేశ్యం ఉన్నట్లయితే Scheduled Tribes కు మొదటిస్థానం ఇవ్వవలసి ఉన్నది. ఆ తరువాత backwardగా ఉన్న హరిజనులకు ఇవ్వాలి. తరువాత open competition మొదలైనది పెట్టినా ఫరవాలేదు. ఇప్పుడు రెండవస్థానం తీసివేసి 9వ స్థానానికి వెళ్ళేటప్పటికి ఎన్ని ఏళ్ళు పడుతుందో ఒక్కొక్క ఉద్యోగస్థుడికి 10, 15 ఏళ్ళు కూడ పట్టవచ్చు. Top ranks పొందడానికి అవకాశం ఉన్నటువంటి కొద్దిమంది హరిజనులకు చాల దెబ్బ, ప్రమాదం. ఇతర కులాలువారు వచ్చినట్లయితే తమవారికెవరికైన ఉద్యోగాలు పోతాయనే ఉద్దేశ్యంచేత, బంధుప్రీతితో ఈ G.O. తీసుకువచ్చి అడ్డంపెట్టి, 9వ స్థానం ఇస్తే అడ్డంలేకుండా పోతారనే సదుద్దేశ్యం కానిపద్ధతిలో ఈ విషయంలో చేశారని నేను మనవిచేస్తున్నాను. ఈ circle లో ఇంకొకటికూడ చెప్పవచ్చు. ఈ circle ను 25 కాదు 50 కి వెయ్యవచ్చు, ఇంకా వెనక్కు తీసుకువెళ్ళవచ్చు. ఈ circleను 20 వరకు కుదించినట్లయితే త్వరలో రావడానికి అవకాశం ఉన్నది. న్యాయం కలిగించాలంటే Scheduled Tribesకు మొట్టమొదటి seat ఇచ్చి తరువాత హరిజనులకు ఇచ్చి ఆ తరువాత వరసగా పెట్టినట్లయితే అందరికిన్యాయం కలుగుతుంది. ఆ పద్ధతిమాత్రం చేయలేదు. ప్రభుత్వం శ్రద్ధతీసుకొని అది తప్పకుండా చేయవలెనని నేను మనవి చేస్తున్నాను.

ఇంక అంటుదోషము విషయమున్నది. ఇది ఇంకా చాలా ఎక్కువగా వున్నది. పూర్వం వేదాలనుండి యిది వస్తున్నట్లుగా వున్నది. దోపిడీ విధానాన్ని సుల

భంగా సాగించుకొనడం కొరకు కొన్ని కులాలను ఈ విధంగా ఆ రోజుల్లో సెట్టారు. శాస్త్రిలను సృష్టించారు. అయితే, ఈనాడు అవన్నీ పోయినట్లుగా రాజ్యాంగ చట్టములో వ్రాసుకుంటున్నాము. కాని, అదేవిధమైన దోపిడీ విధానము ఈనాడు దాని అసలు రంగులో జరుగుతున్నది. అది అనేక రూపాలలో వున్నది. తత్ఫలితంగా దరిద్రుడు దరిద్రుడుగానే వుంటున్నాడు. ధనవంతుడు ధనవంతుడుగానే వుంటున్నాడు. అయితే, ప్రభుత్వం మాత్రం మనరాష్ట్రంలో అంటు దోషమే పూర్తిగా పోయినట్లుగా చెబుతున్నది. కమీషనర్స్ రిపోర్టు ఒకసారి చూడండి. అందులో వారు ఈ విధంగా వ్రాశారు.

"The Government of Andhra Pradesh has issued instructions to the Collectors of all the Districts for maintaining such lists in the year 1955 and information for the year 1959-60 has now been furnished by them. It appears from that untouchability has been completely eradicated from all the villages in the districts of the State" ఇది మిస్‌లీడింగ్ రిపోర్టు. అంటుదోషం మన రాష్ట్రంలో నిజంగా పోయిందా? పల్లెటూళ్ళకు వెడితే అది ఎంతవరకు పోయిందీ మనకు కనబడుతుంది. ఈ రిపోర్టు ఢిల్లీ వెడుతుంది. వారు ఆంధ్రప్రదేశ్‌లో అంటుదోషం పోయిందను కుంటారు. ప్రపంచంలో ఎవరైనా చూసినప్పుడు ఇండియాలో అంటుదోషం లేదను కుంటారు. కాని, ఈ రిపోర్టు వాస్తవ పరిస్థితులను చూపేదిగా మాత్రం లేదని మనవి జేస్తున్నాను. ఇది చాలా మిస్‌లీడింగ్ రిపోర్టు. సోషల్ వెల్‌ఫేర్ శాఖను గూర్చి మాట్లాడే ఈ సందర్భములోనే స్కావెంజెర్స్‌గూర్చి కూడ చెప్పవలసిన అవసరమున్నదని భావిస్తున్నాను. ఈనాడు వారు అనుభవిస్తున్న దుర్భరపరిస్థితిని మనం చూస్తూనే వున్నాం. వారు ఏ ప్రదేశాలలో జీవిస్తున్నారో, వారికి ఆరోగ్య సదుపాయాలేవిధంగా వున్నాయో మనకు తెలుసు. సంఘములో వారిస్థితి అటుంచి ప్రభుత్వముకూడ ఉద్యోగాలలో వారిని మీనియల్ సర్వెంట్సుగా చూస్తున్నది. వారికి విద్య, వైద్య సదుపాయములు కల్పించి, మనుషులుగా వారు బ్రతికే పరిస్థితిని మాత్రం కల్పించడంలేదు. అలాగే ఇతర రాష్ట్రాలు వీరిని ఏ విధంగా పరిగణిస్తున్నది మన రాష్ట్రంలో ఏ విధంగా పరిగణిస్తున్నది తెలియజేస్తాను. దానినిబట్టి మన ప్రభుత్వం వీరిని ఏ విధంగా చూస్తున్నది తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో వీరి జీతం 12 రూపాయిలనుండి 15 రూపాయిలవరకు ఉన్నది. కంటింజెంట్ స్టాఫ్‌గా వీరిని ట్రీట్ చేస్తున్నారు? కేరళలో ఇరవై అయిదురూపాయిలు జీతం, డి. ఎ. ఇరవై అయిదు రూపాయిలు, కాజువల్‌లీవు ఎరండ్‌లీవ్ మొదలైన సౌకర్యాలున్నాయి. పంజాబులో అరవై రూపాయిలవరకు జీతం యిస్తున్నారు. లీవు

రూల్సు అమలుజరుపుతున్నారు. నాలుగవ తరగతి ఉద్యోగులుగా వారిని పరిగణిస్తున్నారు. అంటే పర్మినెంటు కాటగిరీ క్రింద వారు అక్కడ వుంటున్నారన్నమాట. అంతేగాక, రెంట్ ఫ్రీ క్వార్టర్సు వారికి యిస్తున్నారు. తక్కిన రాష్ట్రాలలో వారి పరిస్థితి ఆవిధంగా మన రాష్ట్రంలో మాత్రం ఎందుకు ఈ విధంగా వుండాలి? ఎందుకని ఈ రోజువరకు వారిని కంటింజెంట్ స్టాఫ్‌గా పరిగణిస్తున్నారు? మీనియల్ సర్వెంట్సుగా ఈ రోజువరకు వారిని ఎందుకు అనవలసివస్తున్నది? మేము కూడ ఉద్యోగస్థులమని వారు అనుకునేవిధంగా ఎందుకు చేయడంలేదు? ఎందుకని వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయరు? మంత్రిగారు ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకోనవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను.

ఈ సమయములో హరిజనులకు, ఇళ్ళ స్థలాలు యిచ్చే విషయముగూర్చి కూడ చెప్పవలయునను కుంటున్నాను. చాలాకాలం అవస్థపడ్డ తరువాత లాండ్ ఎక్విజిషన్ అనే చట్టాన్ని తీసుకువచ్చారు. అయితే, ఈ చట్టములో అనేక అడ్డంకులున్నాయి. ఆ అడ్డంకులన్నిగాక, యిప్పుడు మరొక కొత్త అడ్డంకినికూడ యిందులో ప్రవేశ పెట్టారు. అది, దీనిని జిల్లాపరిషత్తులకు అప్పగించడమే ఈ కొత్త అడ్డంకి. జిల్లా పరిషత్తులలో స్టాండింగ్ కమిటీలు ముందు పాస్ చెయ్యాలి, ఆ తరువాత జనరల్ బాడీ పాస్ చేయాలి. ఇంక అందులో ఏ నంబరు భూమి కావాలి, ఎవరికి కావాలి అనే విషయాలన్ని వస్తాయి. ఇంక, ఆ పంచాయితీ ప్రెసిడెంట్సు, జిల్లాపరిషత్తులలోను ఎవరెవరు వుంటారో తమకు తెలుసు. హరిజనులకు ఇళ్ళస్థలాలు యివ్వడానికి వీలులేదనే లాండ్ లార్డ్సు అంతా అందులో వుంటారు. దీనివలన ఒక్క సెంటు భూమికూడ హరిజనులకు రావడానికి వీలులేదు. అందువలన దీనిని హరిజన వెల్‌ఫేర్ డిపార్టుమెంటునుండి విడదీసి ప్రత్యేక శాఖగా రూపొందించి ఈ సమస్యను న్యాయంగా పరిష్కరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) :- అధ్యక్షా, సాంఘిక సంక్షేమ పద్దును బలపరుస్తూ మీద్వారా ఈ సందర్భములలో మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకువస్తాను.

ఈ సంవత్సరం ఈ డిమాండు క్రింద కేటాయించిన డబ్బు చాలా తక్కువగా వున్నది. ఇంకే యితర పద్దులలోనైనా తగ్గించవచ్చునుగాని, హరిజనుల అభివృద్ధికి ఉపకరించే ఈ పద్దులో తగ్గించడం మాత్రం చాలా విచారకరమైన విషయం. స్వరాజ్య సంపాదనానంతరం హరిజనులదుస్థితి కొంతవరకు బాగుపడిందనే చెప్పవచ్చును. మద్రాసు

ప్రభుత్వములో శ్రీ. శే. పూజ్యులు ప్రకాశం పంతులుగారున్నప్పుడు ఒకకోటి రూపాయిలు హరిజన రిజర్వేషన్ ఫండ్‌గా ఏర్పాటుచేశారు. ఇప్పుడు ఆంధ్రుల ఏకైక నాయకులు పూజ్యులు శ్రీ సంజీవరెడ్డిగారు కూడ ఎంతో శ్రద్ధతో ఈ విషయాలను గమనిస్తున్నారు. ఈ సంవత్సరం ఒక కోటి రూపాయిలు హరిజన నిధిగా ఏర్పాటుచేసి, ప్రతి జిల్లాకు అయిదులక్షల రూపాయిల చొప్పున కేటాయించి హరిజనులకు యిళ్ళ స్థలాలు యిచ్చేందుకు ఉపయోగిస్తే బాగుంటుందని మనవిజేస్తున్నాను. అప్పుడు హరిజనులు ప్రభుత్వానికి కృతజ్ఞతగా వుంటారని తెలియజేస్తున్నాను.

హాస్టల్సులో చదువుకునే పిల్లలకు చాలీచాలని విధంగా గ్రాంట్లను యిస్తున్నాను. 15,20 రూపాయిలచొప్పున వారికిబోర్డింగు గ్రాంట్సు యిస్తున్నారు. అది గాక, లంప్ సమ్‌గా కొంత గ్రాంటు యిదివరకు మన ప్రభుత్వంవారు ఏర్పాటుచేశారు. ఇంకా అదనంగా ఈ గ్రాంట్లను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మునిసిపాలిటీ ఇంకా, 200 రూపాయిలవరకు అద్దెచెల్లిస్తూ హాస్టల్సు నడుపుతున్నవారున్నారు. వారికేమీ దీనివలన లాభముండదు. కనీసం ఇంటి అద్దె అయినా వారికి యిచ్చేట్లుగా చేయవలసిందని ప్రార్థిస్తున్నాను.

ఆ ప్రాంతంలో 200–300 హాస్టల్ గ్రాంట్స్ యిస్తున్నారు. సంతోషం. ప్రభుత్వం యిచ్చిన గ్రాంట్సుతోనే గాకుండా మేనేజర్సు చాలాచోట్ల సరిపోయినంతఅన్నం యిస్తున్నారని వింటున్నాను. అందుకు సంతోషమే. కాని పదిమందితో ఒక్కొక్క హాస్టలు నడపమని ప్రభుత్వ వుత్తరువులున్నాయి. వాటిని రద్దుచేయాలి. ఒక హాస్టలుకు కనీసం 20 మంది పిల్లలైనా వుండాలి. లేకపోతే హాస్టలు మేనేజర్సు సరిగా నడిపించలేరు. కాబట్టి ఆ ఏర్పాటు చేయాలి. 100–200 గ్రాంట్స్ యిస్తున్నచోట అదనంగా 20 గ్రాంట్స్ అయినా యివ్వాలి. పర్మనెంటు గ్రాంట్లు 5–6 అయినా యిప్పిస్తారని ఆశిస్తున్నాను.

హరిజన సాంఘిక సంక్షేమ జిల్లాపరిషత్తులకు, పంచాయతీ సమితులకు యిచ్చారు. కాని, క్రింద ఒకటిన్నర సంవత్సరాలనుంచి ఏమీ జరగడంలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. మనం మదరాసు రాష్ట్రంలో వున్నప్పటినుంచీ నేను శాసనసభ్యుడనుగా వుంటున్నాను. కూర్మయ్యగారు మంత్రివర్గంలో వుండగా జిల్లా కలెక్టరుద్వారా ఒక సోషల్ వెల్‌ఫేర్ కమిటీని వేశారు. ఆ కమిటీ ఎన్నో పనులు చేయించింది. ఈ బడ్జెటులో హరిజన, గిరిజన సంక్షేమం గురించి ఎన్నో స్కీములున్నాయి. గ్రామ లెవెల్‌లో ఇందులో నాలుగవ వంతుకూడా అమలు జరగడం కష్టం అవుతోంది. ఇది ఏమవుతుందో

మాకు తెలియడం లేదు. రాజ్యాంగం లోని 45వ సూత్రం తమరు చదివి వినిపించాలని కోరుతున్నాను. హరిజనులకు, గిరిజనులకు అన్ని విధాలా అభివృద్ధికి వచ్చేవరకు నేరుగా స్టేటు గవర్నమెంటే చూడాలని వున్నదంటున్నారు. అలాంటి పరిస్థితులలో కడుబీద లైన హరిజన, గిరిజన ప్రజలను ప్రభుత్వమే నేరుగా చూడాలి. కన్నతల్లినుంచి వేరుచేసి మారుడుతల్లిదగ్గర పెట్టితే బిడ్డలను సరిగా చూస్తుందా? అందుచేత ఈ రిజర్వేషన్స్ వున్నంతకాలం స్టేటు గవర్నమెంటు, జిల్లా లెవెల్ లో కలెక్టరుద్వారా ఈ పనులు నిర్వహించినట్లయితే పేదవారికి ప్రభుత్వం ఎంతో ఉపకారం చేసినట్లవుతుంది. జిల్లా పరిషత్తులకు, సమితులకు అప్పజెప్పకుండా నేరుగాప్రభుత్వమే జిల్లా వెల్ ఫేర్ కమిటీ వేసి కలెక్టరు ఆధ్వర్యాన సంక్షేమ కార్యక్రమాలు జరిపించాలని ప్రార్థిస్తున్నాను.

పందులు, ఎడ్లు, కోళ్ళు మున్నగువాటిని కొనుక్కోడానికి కొన్ని స్కీములు ఉన్నాయి. వెల్ ఫేర్ ఆఫీసరుద్వారా, కలెక్టరుద్వారా అడ్వయిజరీబోర్డు వేసి హరిజనులకు, గిరిజనులకయిస్తే వారు బాగుపడడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఆవిధంగా చేయాలి. బావుల విషయంలో కొన్ని యిబ్బందులున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో 2–3 గ్రామాలకైనా ఒక బావి త్రవ్వించే ఏర్పాటు చేయాలి. కొన్ని గ్రామాలలో మనిషి నడవడానికికూడ త్రోవలేకుండా వుంది కాబట్టి ప్రభుత్వం రహదారి సౌకర్యాలుకూడ కలిగించాలి. బామిని అని ఒక గ్రామం వుంది. అక్కడ కొండజాతి ప్రజలున్నారు. అక్కడ కాలనైజేషన్ స్కీము ఏర్పాటుచేశారు. రోడ్సు వేశారు. ఇళ్ళకు శాంక్షన్సు చేశారు. ఆ తరువాత ఆపుజేశారు. ఇది విచారకరమైన విషయం.

పాతపట్టణం తాలూకాలోని బామిని కాలనీ ఏర్పాటుచేసి గిరిజనులకు తగిన సౌకర్యాలు చేయాలి. ఏజన్సీ ఏరియాలోని డాక్టర్లకు, మాస్టర్లకు ఏజెన్సీ అలవెన్సు యివ్వాలి. లేకపోతే అక్కడకు ఎవరూ రావడంలేదు. నా ప్రాంతం అక్కడ సీతంపేటకు దగ్గరగా ఉన్నది. సీతంపేట సెంటర్ లో వున్నది. అక్కడి హాస్పిటలును అభివృద్ధి చేయాలి. ప్రతిరోజు ఏజెన్సీ ప్రాంతంనుంచి వేలకొలది హరిజనులు, గిరిజనులువచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. వయోజన ఓటింగులో సమితులు పరిషత్తులు ఎన్నుకోబడలేదు. హరిజనులకు వాటిలో ప్రాతినిధ్యం ఉన్నదికాని అంత సరైనదికాదు. ఆ యా జిల్లాలలోవున్న హరిజన, గిరిజన ఎం. ఎల్. ఏ.ల నందరిని బ్లాకులలోని అన్ని కమిటీల మీటింగులకు ఆహ్వానించాలని ప్రభుత్వం ఉత్తరువులివ్వాలి. నూటికి 15 రూపాయలు వారికోసం ఖర్చుచేయాలని ఏర్పాటున్నది. దాని నింతవరకు గ్రామాలలో ఏసమితివారు కూడ అమలుచేయలేదు. పూజ్యులు సోషల్ వెల్ ఫేర్ మంత్రిగారు ఆ డబ్బు సరిగా

ఖర్చయిందో లేదో చూడడానికి ఆ మీటింగులన్నిటికీ ఎం. ఎల్. ఏల. నందరినీ పిలవాలని ఉత్తరువులు జారీచేస్తారని ఆశిస్తున్నాను. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ వున్నాయి. ఇందులో దళాకి జరుగుతున్నట్లు వింటున్నాము. అట్లాగాక, నేరుగా విద్యార్థులకు ముట్టేట్లు చేయాలి. విద్యార్థులకు స్కాలర్‌షిప్ వస్తుందా లేదా అనే భయం లేకుండా ముందుగానే ప్రభుత్వంవారు కాలేజీ అథారిటీస్‌కు మీ కాలేజీలో హరిజనులు, గిరిజనులు వున్నట్లయితే స్కాలర్‌షిప్పులు యివ్వడానికి అభ్యంతరం లేదని ముందుగా తెలియజేస్తే అవొక హామీగా వుంటుంది. అస్పృశ్యత చాలవరకు నివారణ అయింది. కాని గ్రామాలలో యింకా ఇందుకు కృషి చేయవలసి వుంది. ఇదివరకు సాంఘిక సంక్షేమ సంఘం ఒకటి వుండేది. నిజమైనసేవ చేసిన మన వావిలాల గోపాలకృష్ణయ్యగారు, తెన్నేటి విశ్వనాథంగారు, వేములకూర్మయ్యగారు మున్నగువారితో ఒక కమిటీయేర్పాటు చేసి ఈ కార్యక్రమం గురించి ప్రచారం చేయించి, గట్టిచర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

Sri R. Dasarathararamu Reddy (Kovur): In the report it is mentioned that Yerukulas, Yenadis and Sugalis or Lambadas, as they are otherwise called, in Andhra area, have been declared as Scheduled Tribes. I learn that on the basis of the recent Census Report, the Yerukula population is stated to be 2,50,381 and the Central Government, in view of this number, has taken the opinion that it is microscopically a small population therefore, it should be taken out from the Scheduled Tribes and that a communication has been sent to the State Government for its opinion in the matter. In this connection, I would like to submit that in the year 1959, the Home Ministry appointed a Nomadic Tribes Enquiry Sub-Committee and that Sub-Committee had gone into the question and made its recommendations. Lateron the Parliament has appointed the Dhebar Commission which has again submitted its report in the year 1960. Andhra Pradesh itself has appointed its own Committee known as the Andhra Pradesh Tribes Enquiry Committee. This Committee went into the question of these people living out-side the scheduled

areas and its report is also before the Government. In view of these reports which have unanimously recommended for special treatment for Yenadi community, I submit it that it is necessary that the State Government, in view of the fact submitted by me, should recommend for the continuance of these privileges for these communities.

It is on the basis of this, communities have been added to the scheduled tribes and special representation was given to them and in Nellore, Kavali constituency has been allotted for them and we find it has a representative as a member of this house. These Yenadis come under non-agricultural tribes. They are people who live more on food that is gathered rather than on the food that is produced and therefore these people receive special treatment and I request that this Government should consider this problem seriously and make its recommendations to the Central Government.

In regard to the houses that are being allotted either for the Yenadi community or for the Harijan communities we find that most of these houses that are constructed, are not fit for occupation and several people complain that these houses are very badly constructed and sometimes these associations themselves approached the authorities that they themselves may be permitted to construct the houses in which case it must be recognised that these people have no resources and therefore special facilities should be given to them to enable them to construct the houses at their own cost so that they may be properly constructed.

In regard to the hostels, several people are applying every year for recognition so that they may render some

social service to the backward communities in these areas. I request that as far as these applications are concerned, Government should take a sympathetic view and grant them sanction at a very early date. In this connection I would also point out that recently it is the experience of several people that most of these managements are making a profit out of these institutions. We find apart from what the Government gives by way of amount for the boarders, they are also receiving from outside agencies milk powder and such other commodities on a large scale and most of these commodities which are intended by these outside organisations to be used for the benefit of the pupils in the hostels are being sold in the black-market and money is made by them. Government must take a very strict view of this matter and see that every institution that is allotted this stuff should utilise the same for the benefit of the pupils that are living in these hostels. I would also say that the such shops which were introduced over 10 years ago for the benefit of the people who were unemployed and also to rehabilitate the ex-tappers has been found to be a great failure and therefore many of these neera shops are not working for a number of years past. The prohibition policy has been considered by all the members - most of the members of the Treasury Benches - have expressed unanimously their view that in the existing conditions, it is a proper case of repeal, but the national policy has been different and therefore the State Government is not able to act on the suggestion made by the Members of this House and therefore they have suggested that instead of having these neera shops on the basis of licences, they would introduce an auction system which is likely to introduce a healthy competition and it is also likely to result in great benefit to the State. I submit that

these neera shops are not going to work as neera shops and if they are going to work as neera shops and the Government is going to see that they sell neera only, I am sure the Government will not get any amount. These neera shops will collapse immediately after they are started. I am sure that they are going to be used for other purposes for sale of toddy, sweet toddy which is manufactured on a very large scale and therefore I would request the Government to reconsider the policy with regard to the licensing or auctioning of these neera shops. I thank the hon. Speaker for having given me this opportunity to speak on this occasion.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి (మైలారం):-అధ్యక్షా, నేను ప్రవేశపెట్టిన డిమాండు చాలా ముఖ్యమైనది. స్వాతంత్ర్య పోరాటంలో అంటరానితనం నశించాలని, మద్యపాన నిషేధం జరగాలనే నినాదాలతో ముందుకు పోయాము, ఆ నినాదాలతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందంటే అతిశయోక్తికాదు. అంటరానితనం చట్టరీత్యా నిర్మూలన కావాలని చట్టం చేశారు. అంటరానితనం వాస్తవంగా పాటించేవారెందరు? హరిజన నాయకులుకాని, శాసనసభ్యులుకాని, ప్రజాప్రతినిధులుకాని, పాటిస్తున్నారా? అంటుకున్న మాత్రాన వచ్చేదిలేదు; పోయేదిలేదు. అతడు తోటి మానవుడు, తోటి భారతీయుడు, అతడు చిన్నతనంనుంచి బీదరికంలో వుండడం ప్రతిమనిషి నొసటనున్న నల్లమచ్చ అనే feeling ప్రతివారిలో ఉండాలి. అపుడే వారి ఉద్ధరణ జరుగుతుంది కాని ఉపన్యాసాలతో కాని ప్రభుత్వ రిజర్వేషన్ల వల్లకాని వారి ఉద్ధరణ జరుగదు. అస్పృస్యతా నివారణ తరువాత backward వారు, backward కానివారు అని రెండు తెగలుగా విభజించారు. ప్రతిభకలవారు, శక్తివంతులు, విద్యాగలవారు, ఆదాయం, ఆస్థికలవారు ఒక తెగ, ఇవి లేనివారు అమాయకులు మరొక తెగ, backward classes, వెనుకబడినవారిని ముందున్నవారి level కు తీసుకురావాలనే ప్రయత్నం తీవ్రంగా జరుగుతోంది. ఆ ప్రయత్నానికి ప్రతిమనిషి ఎట్లా తోడ్పడాలి? ఇందుకు అనేక సూచనలు చేస్తున్నారు. గ్రామసీమలలోని బంజరుభూములను హరిజనులకు ఇస్తే హరిజనులు బాగుపడతారని అంటున్నారు. కాని ఆ భూమి ఎవరికి ఇస్తే వారికి ఆ భూమి ఎన్నాళ్లు ఉంటుందో అన్నాళ్ళు దరిద్రం అంటుకునే ఉంటుందని మనవి చేస్తున్నాను. కృష్ణా, గోదావరి, నిజామాబాదు వంటి జిల్లాలకు వ్యవసాయం చేసుకునే రైతుకే దరిద్రం

పోలేదని గొంతెత్తి ఏడుస్తూంటే, ఉపన్యాసాలు చేస్తూంటే, ఏదో ఎక్కడనో వెయ్యి సంవత్సరాలనుంచి ఎవరూ ముట్టుకోని భూమి హరిజనునకు ఇస్తే అతడు బాగుపడతాడని అంటే ఎట్లా ? బిచ్చగానికి ఒకపైస ఇచ్చుచున్నట్లు తలాొకగుంట భూమి అడుగుతాడు. దానితో లాభమేమీ లేదు. భూమిమీద ఒత్తిడి తగ్గించాలని ప్లానింగ్ కమిషన్ అంటోంది అని, 75% వరకు ఉండే వత్తిడిని 60% వరకైనా తగ్గించాలని అంటున్నారు. అమెరికాలో నూటికి 12 మందే భూమిపై పనిచేస్తున్నారు. వీరందరిని మొదట కార్ఖానాలకు తీసుకురావాలి. కుచేలునికి ఎక్కువ సంతానం అన్నట్లు పేదవారికే ఎక్కువ సంతానం, ధనికులకు తక్కువ సంతానం ఉంటుంది. ఒక నైజాంకు మాత్రమే పెద్దసంతానం. పెద్ద వారిలో సంతానం కంట్రోలు అయిపోయింది. ధనికుల సంతానం ఇద్దరు ముగ్గురే. బీదవారికి 8 నుంచి 12 వరకు ఉంటుంది. వీరి ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటే ప్రజాప్రతినిధులైనవారు ఊరూరా తిరిగి గుడిసె గుడిసెకుపోయి ఇద్దరికంటె పిల్లలు ఎక్కువ అయినచో నీ భార్య ఆరోగ్యానికి, పిల్లల ఆరోగ్యానికి మంచిదికాదుఅని నచ్చచెప్పి కంట్రోలు చేయిస్తే వారు బాగుపడతారు. ప్రతి సంవత్సరం 80 లక్షల జనాభ పెరుగుతూంటే ఎక్కడనుంచి భూమి తేవాలి. ఎక్కడ పుండు ఉందో అక్కడనే మందు పెట్టాలి కాని ఉపన్యాసాలతో కాదు. అందరూ దీక్షపూనాలి–వచ్చే సంవత్సరానికి జనాభా పెరుగుదలను 2.15% నుంచి 1% కు reduce చేయాలి.

ఇంకా కొంతకాలం మన జనాభా static గా ఉండాలి. వ్యక్తి బాధ్యతను గుర్తించి పనిచేస్తే దేశం బాగుపడుతుంది. కాని కేవలం అసెంబ్లీలో ఉపన్యాసములు చేసినందువల్లగాని గవర్నమెంటును ఎత్తిపొడిచినందువల్లగాని లాభంలేదు. ఇది కేవలం గవర్నమెంటుని సపోర్టుచేసే ఉపన్యాసమని అపోహపడవచ్చు. అదికాదు. నిజముగా అభివృద్ధి జరగాలంటే కష్టించిపనిచేయాలి. గవర్నమెంటును ఎత్తిపొడవడం సీట్లు ఎక్కువ సంపాదించడానికి అక్కరకు వస్తుంది, శ్రీ సంజీవయ్యగారు ఒక జి. ఓ. యిచ్చిపోయినారు. అది అమలు జరగలేదని అంటున్నారు. వృద్ధి కావడానికి ప్రతిమనిషికి సమానఅవకాశం ఉండాలి. ప్రమోషన్లు ఆడే నిష్పత్తిలో యివ్వాలంటే చిక్కువస్తుంది. ప్రతిభగలవారిని, సమర్థులను సూపర్ సీడ్ చేసి శక్తి ప్రతిభ లేనివారికి ప్రమోషన్లు యిస్తే శక్తి గలవాడు పనిచేయడు, శక్తిలేనివాడు పనిచేయలేరు. ఆవిధముగా జరగవలసిన కార్యక్రమాలు కుంటుబడతాయి. ఉద్యోగాలు అంటే కేవలం గవర్నమెంటు ఉద్యోగాలేనా ? ఇతర ఉద్యోగాలు లేవా? ఫ్యాక్టరీలలో కోటా అడగవచ్చు. మద్యపాన నిషేధం ఉండాలా పోవాలా, చైనా దండయాత్ర జరిపింది కాబట్టి పైకం కావలసివుంది, అంచేత ప్రొహిబిషన్ పోవాలని అనేకమంది సభ్యులు మాట్లా

డారు. ప్రతి దండయాత్రవచ్చినప్పుడు, ప్రతి క్లిష్టసమయంలో మూల సూత్రాలన్ని తిరగదోడితే Where are we going to stand? మద్యపాన నిషేధం అతిపవిత్రమైనదని అనుకొన్నాము. దానిని మూలసూత్రముగా పెట్టుకున్నాము. ప్రతి శాసనము ఆంధ్రప్రదేశ్ అంతకు వర్తించాలి. కాని మద్యపాన నిషేధం ఆంధ్రకు మాత్రం వర్తిస్తుంది తెలంగాణాకు వర్తించదు. సగము చీకటి, సగము వెలుగు. Prohibition ఉన్నచోట వెలుగా లేనిచోట వెలుగా అంటే అది వేరే విషయం. పూర్తిగా cent per cent results రాకపోతే 50% తో 51% తో తృప్తి పడాలి. ఆంధ్రప్రాంతంలో ఉన్న ప్రొహిబిషను అట్లా కంటిన్యూ అయి ఇక్కడ కొంతకాలంవరకు ప్రొహిబిషను రాకుండా ఉంటే మంచిది కాని ప్రొహిబిషన్ scrap చేస్తే ఆదాయం పెరుగుతుంది అంటారు. మొత్తం దేశం ఆదాయం 14 వేల కోట్ల రూపాయలు ఏ రూపంలో tax వేసినా, బట్టలమీద tax వేసినా, సినిమామీద వేసినా, బస్సు ప్రయాణంమీద వేసినా ఆదాయం వస్తుందిగాని కొత్త రూపాయలు పుట్టవు. 14 వేల కోట్లరూపాయలలో 8%, లేక 10% పన్ను రూపంలో ఆదాయం వస్తున్నది. అబ్కారీ ఆదాయం పెరిగితే యితర ఆదాయం తగ్గిపోతుంది. త్రాగుడుపన్నుద్వారా ఆదాయం వచ్చినపుడు, త్రాగేవారు బట్టలు కొనలేరు, సినిమా చూడలేరు. కాని భోజనాలు తక్కువవుతాయి. కేవలం దానితో ఆదాయం పెరగదు అని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందల) :– అధ్యక్షు మహాశయా, ఇప్పుడు మానవ సంఘంలో అందులో ముఖ్యంగా సోషలిస్టిక్ పేటర్న్‌లో అన్నికులాల మానవులందరు సమానంగా ఉండాలనే ఉద్దేశ్యముతో ఎక్కడయినా వెనుకబడి ఉంటే వారందరిని అన్నివిధాలా ఆర్థికంగా, సాంఘికంగా, మానసికంగా అందరితోసమానంగా చేయాలనే ఉద్దేశ్యముతో ఇన్ని కోట్లు ఖర్చుపెట్టి ఈ డిమాండును ప్రతిపాదించినారు. చాల సంతోషమే. బడ్జెటులో గిరిజనులు, హరిజనులు, స్త్రీలు, ఇంక వెనుకబడిన చాల కులాల వారందరికి సంబంధించిన డిమాండు ఇది. గిరిజనులు మన్యప్రాంతాలలో మానవులకు దూరంగా ఉంటున్నారు. వారుకూడా దేశస్వాతంత్ర్యముకోసము, విదేశీయులను మన దేశంనుంచి పారద్రోలడానికి పాటుపడ్డారు. శ్రీ సీతారామరాజుగారి కృషి అందరికి తెలిసినదే. అటువంటప్పుడు వారికి కూడా సౌకర్యాలు కలుగజేయాలనే ఉద్దేశ్యముతో స్కూల్సు, హాస్టల్సు పెట్టినారు. నాగరికతతో వారుకూడా ముందుకు రావాలంటే ముఖ్యమయినవి కమ్యూనికేషన్సు. రోడ్లు ఎక్కువగా వేయాలి. వారు మన ప్రాంతానికి రావడానికి, మనం అక్కడకు వెళ్ళడానికి వారు సంపాదించే సంపదను ఇతరత్రా

అమ్ముకొనడానికి వీలుగా ఉండేటట్లు రోడ్లు చాల ముఖ్యమయిన పాత్ర అని నేను విన్నవించుకుంటున్నాను. గిరిజనులకు రోడ్డు సదుపాయాలు కలుగజేస్తే మనతో సంబంధం కలుగజేసుకొని వారు ముందుకు రావడానికి వీలుంటుంది. ఇంకొక బాధ కూడా ఉంది. గిరిజనులకు గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో మాత్రం కొన్ని సదుపాయాలను కలుగజేసినట్లు తెలవిచ్చారు. అయితే రాయలసీమలోకూడా కర్నూలు జిల్లాలో కొండప్రాంతాలలో చాలమంది గిరిజనులు ఉన్నారు. వారికికూడా సదుపాయాలు కలుగజేయాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో ఉన్న కొంతమంది గిరిజనులు పశువులు మేపుకొనడానికి పుల్లరి లేదని తెలిసినది. అదేప్రకారం రాయలసీమలో పశువులను మేపుకొనే సుగాలీ మొదలగు గిరిజనులకు సదుపాయాలు కలుగజేయాలి. అయితే freeగా విడిచిపెట్టి కొండలు పాడుచేయాలనికాదు. కొన్ని హద్దులలో సదుపాయాలు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. హరిజనులగురించి చెప్పారు. ఇంతకుముందు విన్నవించుకున్నాను. హరిజనులు చాలా వెనుకబడిఉన్నారు. పల్లెలలో నానా అవస్థలు పడుతున్నారు. వారికి ఏవేవో సదుపాయాలు చేస్తున్నారు. అన్నిటికంటె ఆర్థికముగా సహాయము చేయడమే మొట్టమొదటిదిగా ఉంటుంది. ఎప్పుడయితే వారు ఆర్థికముగా ముందుకువచ్చి, విద్యలో కొంతవరకు చదువుకొని ఇండ్లు కట్టుకొని మనతోపాటు సరిసమానంగా శుభ్రంగా ఉంటారో అప్పుడు భేదం అనేది ఉండదని చాలా అనుభవం. ఆవిధముగా చేయాలి. ఇండ్లు కట్టించడంలో ఏమాత్రం లోటు లేకుండా ప్రయత్నం చేయాలని ఇంతకుముందుకూడా శ్రీ సంజీవరెడ్డిగారికే ఒకమారు విన్నవించుకుంటిని. వారుకూడా ఒప్పుకున్నారు. వారు ఏవిధముగా ముందుకు రావడానికి వీలుంటుందో పరిశుభ్రంగా ఉండడానికి వీలుంటుందో మానసికంగా ఆవాతావరణం కలుగజేస్తే బాగుంటుంది. భూములు ఇస్తున్నామని చెప్పారు. ఇంతకుముందు మిత్రుడు అడుక్కొన్నట్టు ఉందన్నారు. వాస్తవమే. ఒక భూమి చేయాలంటే దానికి స్థోమతు ఉండాలి. ఒక కాడి ఎద్దులు ఉండాలి. విత్తనాలుండాలి. చేసేదానికి కూలి ఉండాలి. అది వారేచేస్తారు. ఈ సదుపాయాలన్నీ చేయడంలో ఈ సంవత్సరం బడ్జెటులో ఎడ్లకుమాత్రం గతసంవత్సరం రు. 9.59 లక్షలను రు 8 లక్షలవరకు తగ్గించేసినారు. గతసంవత్సరం రు. 1.70 లక్షలుంటే ఈసంవత్సరం రు. 1.20 లక్షలు చేశారు. ఇది కొదవగాఉంది. ఎందుకంటే ఎడ్లు లేకుండా హరిజనులు ఎట్లా వ్యవసాయం చేయడానికి వీలవుతుందో అవగాహనకాలేదు. కాడి ఎద్దులుంటే రైతుకు ఒక గౌరవం ఉంటుంది. హరిజనులకు కాడి ఎద్దులనైనా సమకూరిస్తే వారు భూమిని చేసుకొనడానికి గాని ఇతరులకు వ్యవసాయానికిపోయే ఒక స్థోమతు ఏర్పడుతుంది. సాంఘికంగా విలువ వస్తుంది. కాబట్టి ఎద్దులకు ఏమాత్రం తగ్గించకుండా వారికి ఒక కాడి ఎద్దులను యిస్తే నే

బాగుంటుందని నా విన్నపం. ఇండ్లనుగురించి విన్నవించుకొన్నాను. చాలాచోట్ల స్థలాలు యిచ్చినారు. శాంక్షను అయినాయి. పులివెందల తాలూకాలో అలమన్నపాడు గ్రామంలో శాంక్షనయి రెండుసంవత్సరాలయినది. డబ్బులేక అభూమిని ఇతరులకు అమ్ముకొనడం డబ్బులేదని ప్రభుత్వం కొంచెం చీకాకులు కలిగించడం జరిగింది. గృహాలు కట్టించడానికి స్థలాలు యివ్వడానికి ఆటంకాలు లేకుండా తొందరగా చర్యలు తీసుకోవాలని నా విన్నపం. ఉద్యోగాలకు సంబంధించి సంజీవయ్యగారు ఒక చట్టము చేశారు. సంజీవరెడ్డిగారువచ్చి దానిని ఉల్లంఘించారని చాలామంది మిత్రులు చెప్పారు. మేము చదువుకొనేటప్పుడు మా హెడ్‌మాష్టరు బాగా marks వచ్చేవారిని ఒకపక్కకు పెట్టి marks రానివారిని ప్రశ్నలు అడిగేవారు. ఆవిధముగా వున్నవారికి 2 మార్కులు ఇచ్చి pass చేయాలని ఎక్కడాలేదు.

(*Mr. Speaker in the Chair*)

Merit అనేది మంచిది. Marks తక్కువ వచ్చినప్పటికి కొంతమందిని తీసుకొంటే బాగుంటుంది కాని చదువురాని అందరిని తెచ్చి పరిపాలన చేయండని అంటే ఎంతో విపరీతముగా వుంటుంది. ఈయన హరిజనులకు వ్యతిరేకమా అని కొంతమంది మిత్రులు భావించవచ్చు. కాని ఉన్నయదార్థపరిస్థితిని తెలియచేస్తున్నాను. వారికి నైపుణ్యము వున్న పనులలో వారికి సదుపాయాలు కలుగచేయాలని మనవిచేస్తున్నాను. ప్రతిసారి Promotions కావాలని అనడము న్యాయముకాదు. Merit వల్లనేకదా సంజీవయ్యగారు ముఖ్యమంత్రి అయినారు. హరిజనులకు చదువుచెప్పించి, ఆర్థికంగా వారిని ముందుకు తీసుకొని రావాలి అని మనవిచేస్తున్నాను. Communal rotationలో మాకు విచారము కలుగుతోంది. మేముకూడ కాపులమే. ఒకజిల్లాలో కాపులు వెనుకబడినవారమని, ఇంకొకజిల్లాలో కాపులు ముందువుండినారు అని అంటారు. ఆవిధముగా కాకుండా ఎవరయినాసరే economic backwardnessని దృష్టిలోపెట్టుకొని సదుపాయాలు కలుగచేయాలి. భిక్షుక గృహాలకు కొంతడబ్బు కేటాయించారు. ప్రతిచోట్ల వీరిబెడద చాల దుర్భరముగా వుంది. ప్రతిటౌనులోను భిక్షుకగృహాలను ఏర్పాటుచేసి వారికి పనులు కల్పిస్తే వారికి ఈదురలవాట్లు పోతాయని అనుకొంటున్నాను. స్త్రీల సంక్షేమము ప్రతి పురుషుడు చూడవలసిన అవసరము ఉన్నది. "పురుష నిర్మిత వట్టాల క్రిందపడి నలిగిపోతున్నాము" అని ఈమధ్య మన మినిష్టరుగారు చెప్పినది స్త్రీలకు చెడ్డ చేస్తున్నాము అని నాకు అనిపించలేదు. వారికి మనకంటె బాధ్యత ఎక్కువగా వుంటుంది. వారిని పవిత్రముగా చూసుకుంటున్నాము. అందరము వారి సంక్షేమముగురించి పాటు పడాలనే మనవిచేస్తున్నాను. మద్యనిషేధము తీసివేయాలని దానివల్ల లంచగొండితనము

ఎక్కువ అవుతున్నదని, అవినీతి ఎక్కువ అవుతున్నదని అందరు చెప్పుతున్నారు. కాబట్టి మద్యనిషేధాన్ని ఎత్తివేస్తే బాగుంటుందని మనవిచేస్తూ ఈ అవకాశము ఇచ్చినందుకు ధన్యవాదాలు తెల్పుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. మల్లికార్జునరావు (చిల్లంచర్ల) : ఆంధ్రప్రదేశ్ విధానమండలి సభాపతి మహాశయా, ఈనాడు షెడ్యూల్డు జాతుల, షెడ్యూల్డుకులాల, ఇతర వెనుకబడిన తరగతి సంక్షేమడిమాండును బలపరుస్తూ నాకుగల సందేహాలను విన్నవించుకొంటున్నాను. గిరిజనులు, హరిజనులు వెనుకబడిన జాతులవారు. అప్పటి పరిపాలకులు వారిని దరిచేరనీయక అనేకవిధాలుగా విడిచిపెట్టడముచేత వారికోసము కోట్లాదిరూపాయలు ఖర్చుపెట్టి వారిని పైకి తీసుకొనిరావలసివస్తున్నది. వారు చేసే గురాచారాలు బిక్షుకము, దొంగతనము వగైరా మానవులు చేయని పనులు చేసేస్థితిలో పడివున్నారు. అంటే పెద్దవైనవారు, రాజ్యపాలకులు, హుందాకల్గినవారు, విద్యావంతులదే ఈ లోపము అని ఈ సభయందు చెప్పకతప్పదు. అందుచేత వారికొరకు ఖర్చుపెట్టాలి. చేసిన తప్పు సవరించుకొనడము అవసరము. వారందరిని పైకి తీసుకొనిరావలసిన బాధ్యత మన ప్రభుత్వాలపైన ఉంది. అలా చేయనినాడు మనదేశములో 15 కోట్లు జనాభా వున్నవారు ఇంకొకవిధముగా భావించి వ్యతిరేకదృక్పథముతో వుండి ప్రభుత్వానికి సహకరించే పద్ధతిని సడలించుకొని, వెనుకకు తగ్గే దుస్థితి వస్తుందని అనుకొంటున్నాను. ఆ స్థితి రాకూడదు. వారికోసం వెచ్చిస్తున్న డబ్బు సరియైన పద్ధతులలో అమలు జరుగుతున్నదా లేదా అని ప్రభుత్వోద్యోగులు మధ్యమధ్య ఆలోచించుకోవలసిన అవసరమువుంది. చదువులేనిదే ఎవ్వరూ ముందుకు రాలేరు. ధనవంతుల పిల్లలయినా, ఉన్నత కుటుంబములోని పిల్లలయినా చదువుకొంటేనే ముందుకు రాగలరు. చదువు లేకపోతే సంఘమునుంచి వేరు; రూపమునుంచివేరు; జాతినుంచి వేరు; ఆచారమునుంచి వేరు; బ్రాహ్మణుల పిల్లలయినప్పటికి చదువుకోకపోతే ముట్టుకోడానికి భయపడతాము. ఆ విధముగా వేరుకాగలుగుతారు. వెనుకబడిన జాతులవారికి చదువు పథకాలు వేసి, ఎక్కువ డబ్బును ఖర్చుపెట్టాలని మనవిచేస్తున్నాను. 1961 నుంచి ఖర్చుపెడుతున్న మొత్తాలను చూస్తే క్రమముగా తగ్గుతూవున్నట్లు కన్పిస్తుంది. షెడ్యూల్డు ట్రైబ్స్, మాల మాదిగ అని పిలువబడే జాతులయావన్మందికి విద్యా సౌకర్యాలు కలుగచేసి, వారిని అభివృద్ధిలోకి తీసుకొనిరావడానికి ఎక్కువ డబ్బును ఖర్చుపెట్టాలని మనవి చేస్తున్నాను. కొన్నిచోట్ల సరిగా చదువుకోలేక పోతున్నారు. ఒక బి. ఎ. విద్యార్థి scholarship కొరకు దరఖాస్తు పెట్టుకొన్నాడు. సమయానికి రాలేదు. Fees కట్టడానికి డబ్బులేదు. పరీక్షలకు పోవాలి. ఈ scholarship

వస్తుందో రాదో అని గ్యారంటీ లేకపోవడమువల్ల హరిజనులు, గిరిజనులు, వెనుకపడిన వారంతా భయపడుతున్నారు. ఆ కారణంవల్ల తొమ్మిదినెలలు చదివినా కూడా మార్చి నెలలో పరీక్షకు వెళ్ళేముందు గుండె దడదడ కొట్టుకొని, మతిపోయి, పిచ్చెక్కి-చనిపోతున్నారుకూడా. కనుక మంత్రిగారు ఫలానా ఫలానా జాతులవారు అప్లికేషనులు పెట్టుకొంటే తప్పక డబ్బు ఇస్తామని ఎస్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాను. లేకపోతే ఒక కోఆపరేటివ్ సంఘాన్ని పెట్టి దానిద్వారా పుస్తకాలు, note books, పరీక్షఫీజ్, పెన్సిళ్ళు మొదలైనవి విద్యార్థులకు అందేటట్లు చేయాలి. నిజంగా వెనుకబడిన జాతులవారు అభివృద్ధిలోనికి రావాలంటే హరిజన గిరిజన హాస్టల్స్‌కు ప్రభుత్వం ఇతోధిక సహాయం చేయాలి. హరిజనులకుగాని, ఇతర వెనుకబడిన జాతులకు గాని ఇచ్చే స్కాలర్‌షిప్పులకు జమా ఖర్చులు లేవు. గత సంవత్సరంకూడా అలా జరిగితే నేను ఎసంబ్లీలో చెప్పాను. ఈసారి వచ్చిన అప్లికేషన్స్‌కు ప్రభుత్వం శాంక్షన్ చేసినందుకు సంతోషం. కాని దానికి సంబంధించిన డైరెక్టర్లు, ఇతర ఆఫీసర్లు వెంటవెంటనే పనులు చేసేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. ఈ జాతివారు బాగుపడటానికి హైదరాబాదులో ఒక సాంస్కృతిక పరిశోధనా సంస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. ఆ జాతులవారు సాంఘిక, ఆర్థిక, నైతిక, విజ్ఞాన విషయాలు అక్కడ తెల్సుకొనటానికి వారికక్కడ ఎక్కువ సౌకర్యాలు కలిగేవిధంగా చూడాలని కోరుతున్నాను. అక్కడ వారికి training సంపూర్ణంగా ఇచ్చినపిదప వారిని పల్లెటూర్లకు పంపిస్తే కొద్దికాలంలోనే గ్రామంలోని ప్రజలు అభివృద్ధిలోనికి వస్తారు. వారికి ratio ప్రకారం ఉద్యోగాలు రాకపోయినా చదువుకొన్నవారికైనా వచ్చేటట్లుగా ప్రభుత్వంవారికి సహకారం ఇచ్చి వారిని అభివృద్ధిలోనికి తెచ్చేవిధానాలను ఆలోచించి అమలుచేయాలని కోరుతూ ఇంతటితో శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. బుచ్చయ్య (బూర్గంపాడు) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సంక్షేమ డిమాండువల్ల మన రాష్ట్రంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, వరంగల్లు, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలలో 1961 జనాభా ప్రకారం షెడ్యూల్ జాతులవారు 11,24,368 మంది ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే వారికి ఈ బడ్జెటులో 30.90 లక్షలు కేటాయించారు. అంటే మనిషికి సగటున సంవత్సరానికి రు. 2-35 న. పై. కేటాయించబడింది. అంటే మనిషికి నెలకు 18 నయాపైసలు కేటాయించారన్నమాట. ఆ 18 పైసలతో ఆర్థికంగా సాంఘికంగా ఎంత ముందుకువస్తారో ఎంత అభివృద్ధిచెందుతారో ఆలోచించాలని కోరుతున్నాను. వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇంకా ఇతర వ్యవసాయ

పరికరాలు, దుక్కిటెడ్లు మొదలైనవి సప్లయి చేయటంలేదు. ఇప్పుడడుగుతుంటే అత్యవసర పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. వెనుకబడిన జాతులవారు- చేసుకొనే వ్యవసాయానికి, కుటీరపరిశ్రమలకు, రాకపోకల సౌకర్యాలు కల్గించటానికి, వాటి సరఫరాకు, వైద్య, విద్య, గృహవసతులు కల్గించటానికి, వారి విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇవ్వటానికి వీటికోసం అత్యధిక డబ్బు కేటాయించవలసివున్నా అత్యవసర పరిస్థితివల్ల ఆ కేటాయింపులో కొంత తగ్గించారు. వారున్న ప్రాంతాలలో ఇంతవరకు ఎంత అభివృద్ధి జరిగిందో ఖమ్మం జిల్లాకు సంబంధించినంతవరకు చెబుతాను. ఖమ్మం జిల్లాలో బూర్గంపాడు తాలూకాలో, పాల్వంచ, ఇల్లెందు తాలూకాలలో కోయ లున్న ప్రాంతాన్ని ఏజన్సీలుగా ప్రకటించారు. అక్కడున్న గట్టు నెంబర్లు, చెంచురాయిలు, పోరంబోకులను వారు చేసుకొంటుంటే వారిని భూస్వాములు బేదఖలు చేయిస్తున్నారు. ఆ విషయం గురించి వారు వ్రాతపూర్వకంగా సోషల్ డిపార్టుమెంటువారికి దరఖాస్తులు పెట్టుకున్నారు. నేనుకూడ వారికి అన్యాయం జరుగుతున్నదని అక్కడవున్న R.D.O. కు చెప్పినా ఆయన వారిని బేదఖలు చేయించటానికి not ice ఇచ్చారు. అలాకాక వారికి న్యాయం కలుగచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

•

ఇక రాకపోకల విషయం చూస్తే అడవిప్రాంతంలో ఉన్న కోయలు తమవద్ద ఉన్న వస్తువులను బస్తీలకు తెచ్చి అమ్ముకోవాలంటే వారు బస్తీకిరావటానికి రోడ్లు వేయాలని ఎప్పటినుంచో కోరబడుతున్నది. 1962–63 లో రోడ్లకు 9.59 లక్షలు కేటాయిస్తే 1963–64 లో 3.88 లక్షలు కేటాయించారు. 5.71 లక్షలను ఎందుకు తగ్గించవలసివచ్చిందో నాకు అర్థంకావటంలేదు. రోడ్లన్నీ పూర్తిగా వేయటం అయినదా అని అడుగుతున్నాను. షెడ్యూల్ ఏరియాలోవున్న బావులను ఇంతవరకు పూర్తి చేశారా అని అడుగుతున్నాను. ఈ 15 సంవత్సరాలలో ప్రభుత్వం షెడ్యూల్ జాతులున్న ప్రాంతాలలో ఎన్ని చెఱువులు, కుంటలు మరమ్మతు చేశారని నేను అడుగుతున్నాను.

ఉదాహరణకు బూర్గంపాడులో తుమ్మలచెరువు అని ఒక చెరువు ఉన్నది. అది ఎప్పుడో పురాతనకాలంలో త్రవ్విన చెరువు. దానిక్రింద దాదాపు 13 వేలు ఎకరాలు సాగు అవుతుంది. ఆ చెరువు పోయినందువల్ల, ఎన్నో సంవత్సరాలనుంచి కాస్తా సాగుచేసుకొంటున్న కోయలు ఇప్పుడు బాధపడుతూఉంటే, ఈ ప్రభుత్వానికి గత అసెంబ్లీలోకూడా నేను చెప్పటం జరిగింది. కాని ఈసారి వ్రాతపూర్వకంగా

పెట్టడం జరిగింది. కాని మన బడ్జెటులోగాని, Irrigation పద్దుక్రిందగాని చూచినప్పుడు, ఇది ఎక్కడాకూడా సూచింపబడలేదు. అసలు కోయలను బాగుచేయడానికి ఆ చెరువులుగాని, కుంటలుగాని బాగుచేయించడానికి ప్రయత్నించడంలేదు. వారు ఎక్కడో నీళ్లుత్రాగి విపరీతమైన జబ్బులతో బాధపడుచున్నారు. వాళ్ళకు అలాంటి జబ్బులు రాకుండా ప్రభుత్వం ఆలోచిస్తుందా అంటే లేదు. ఎక్కడైనా వైద్యులను పెట్టితే, డాక్టర్లు తమదగ్గర ఉన్న మందులను అమ్ముకొని ఆ కోయలకు వెనుకబడిన జాతులకు ఇచ్చినట్లు వ్రాసుకొంటారు. ఆ డబ్బులు మాత్రం ఇంతవరకు ఇయ్యలేదు. ఈనాడు గ్రామాలు తిరిగి ఎంతవరకు మందులు పంపకం చేసింది ఆ రిపోర్టు మాత్రం స్పష్టంగా ఇస్తారు. అయితే ఈ మందులన్నీ కూడా ఎక్కడికి పోతున్నాయంటే, డబ్బు ఉన్నవారికే అవి పోతున్నాయి. వారికే అవి అమ్ముకోవడం జరుగుతుంది. రెండవది, వాళ్ళ వ్యవసాయాన్ని అభివృద్ధిచేయాలంటే, ప్రభుత్వము ఏమి చేయవలసియుంటుంది? ఎన్నోరకాలుగా వాళ్ళకు సహాయం చేస్తున్నామనే పేరుతో ఆ ఉద్యోగస్తులను మేపటం తప్ప, ఆ కోయలను బాగుచేసే పద్ధతి ఏమీ కనపడడం లేదు. ఎన్నో schemes పెట్టారు. కాని ఈ schemes ద్వారా కొంతమంది ఉద్యోగస్తులకు జీతాలు దక్కుతున్నాయి గాని వాటిద్వారా కోయలు బాగుపడలేదు అనేది స్పష్టంగా నేను చెప్పదలచుకొన్నాను. ఈ కోయలను, ఈ schedule జాతులకు, వెనుకబడిన వారిని అభివృద్ధిపరచాలంటే వ్యవసాయ సహకార సంఘాలద్వారా ప్రభుత్వము వాళ్ళకు అనేకరకాల ఆర్థిక సహాయం చేస్తూ వాళ్ళను ప్రోత్సహించి, వారికి వ్యవసాయం చేసే పద్ధతులను వివరంగా చెప్పి దానితో వారిని ముందుకు తీసుకు రావడానికి ప్రయత్నం చేసినప్పుడే వాళ్లు బాగుపడతారు. కుటీరపరిశ్రమలని, అవి అనీ, ఇవిఅనీ ఎన్నోరకాల స్కీములు పెట్టి, వాటికొరకు ఇంత staff అని, ఇంతమంది గ్యాంగు అని ఈవిధంగా డబ్బు ఖర్చుపెడుతున్నారు. కాని ఈ గ్యాంగులన్నిటికి కూడా డబ్బును లెక్కవేసుకొన్నప్పుడు, ఈ పద్దులో కేటాయించిన డబ్బు ఆ ఉద్యోగస్తుల జీతాలకి సరిపోతుంది. అంతేకాకుండా కొన్నిచోట్ల వారికి సహాయంగా ఇచ్చే ఆ కొద్దిడబ్బుకూడా ఉద్యోగస్తులు కాజేస్తూ, వారికి ఆ సహాయం లేకుండా చేస్తున్నారు. ఉదాహరణకు ఇల్లందు తాలూకాలో సోదల ఆఫీసు ఉన్నప్పుడు, అక్కడ కోయలకు కొంతమందికి దున్నేటి ఎడ్లు supply చేసే నిమిత్తం డబ్బు ఇస్తే, "మీకు డబ్బు ఇస్తే కాపుసారాయి త్రాగుతారు, అందువల్ల మీకు డబ్బు ఇవ్వడం సాధ్యపడదు, అందువల్ల మేమే ఎడ్లు తీసుకువచ్చి ఇస్తామని అన్నారు" కాని ఆవిధంగా చేయకుండా ఒకఊరిలో ఇద్దరి రైతుల పేర్లు, కోయవాళ్ళ పేర్లు వ్రాసుకొని, వారికి డబ్బు ఇచ్చినట్లుగా ఎవరైనా ఆ యేటిమీదకు వచ్చినప్పుడు, వారితో సంతకాలు

తీసుకొనేవారు. ఆవిధంగా recordలో మాత్రం ఫలానావారికి డబ్బు ఇచ్చినట్లుగా ఉంటుంది. ఆ డబ్బుమాత్రం వాళ్ళకుముట్టదు. ఆ డబ్బు వచ్చింది వాళ్ళకు తెలియదు. ఆదేమిటోకూడా వారికి తెలియదు. ప్రభుత్వము ఏదైతే కోయలను ముందుకుతీసుకు రావాలని ప్రేమతో 18 న. పైసలు పెంచిందో, అది వారికి దక్కుతుందా అంటే లేదు; officersకు దక్కుతుంది. కాబట్టి, ఆవిధంగా అది officersకు దక్కకుండా ఆ ప్రజలను పైకితీసుకురావాలనేటటువంటి అభిప్రాయం ప్రభుత్వానికి ఉన్నట్లయితే, సహకార వ్యవసాయ సంఘాలుపెట్టి, వాటిద్వారా వారిని పైకితీసుకురావడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. గంగిసెట్టి (అల్లవరం) : అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ప్రతిపాదించిన Social Welfare Demandను, Excise శాఖ Demandను బలపరుస్తూ, కొన్ని విషయాలు తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలెనని సంకల్పించినాను. ఈ Social Welfareకు 1962–63 లో రు. 3,55,99,000/– లు కేటాయించారు. అంటే రు. 21,92,300 లు ఈ సంవత్సరం తగ్గించారు అనేది ఈ అంకెలవల్ల తెలుస్తున్నది. ఈ Social Welfareకు సంబంధించి, ఇందులో ఒక్క హరిజనులకేకాదు, గిరిజనులో ఇతర వెనుకబడిన తరగతులు, వర్గాలు అన్నీకూడా ఇందులోనే ఇమిడి ఉన్నారనేది అందరికి తెలిసినవిషయమే. అటువంటప్పుడు ఈపద్దు వీరి అభివృద్ధికి ఎంతమాత్రం చాలదని నామట్టుకు నేను అభిప్రాయపడుతున్నాను. విద్యావిషయకంగా ఇంకా తల దాచుకొనేదానికి స్థానం లేక అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి ఈ నిమ్నజాతుల ఉద్ధరణకు ఇది ఎంతగానో ఉపకరించదని నా అభిప్రాయము. కుటీర పరిశ్రమలు ఆయా వృత్తులకు పరికరాల సహాయం చేయడం, మొదలగు కార్యక్రమం ఇందులో చూపించారు. ఇంకా వీరికి hostels అని, schools అని, scholarships అని ఇంకా ఎన్నోరకాలుగా సహాయం చేయుటకు ఇందులో provisions చూపించారు. కాని ఇదంతా వట్టిమాటలతోనే వ్యవహారం చేస్తున్నట్లు ఉన్నదితప్ప సంతృప్తికరంగా వారు ముందుకుపోయేదానికి వీలుగా చేస్తున్నట్లు ఏదీ నాకు గోచరించడంలేదు. ఇప్పుడు వీరికి నివాసస్థలాలకొరకు ఆరులక్షల చిల్లర కేటాయించినట్లు తెలుస్తున్నది. ఒక్క తూ. గోదావరిజిల్లా చూచుకొన్నట్లయితే, అక్కడపరిషతులోStanding Committee 3 (b) లో నేను సభ్యుడుగా ఉన్నప్పుడు, మేము నిర్ణయించిన ప్రకారంగా తూర్పు గోదావరి జిల్లాలోని 25 Blocksలో ఒక్కొక్క Blockలో ఒక్కొక్క గ్రామం చొప్పున తీసుకొని, ఆ విధంగా 25 బ్లాకులకు 25 గ్రామాలలో ఒక్కొక్కదాంట్లో 50 నివాసస్థలాలు ఏర్పాటు చేసినప్పటికిని ఈ నిమ్నజాతులకు ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి,

ఒక్క జిల్లాలోనే ఆరు లక్షలు రూపాయలు అవుతుంది. అటువంటప్పుడు రాష్ట్రం మొత్తంమీద ఈ మొత్తంలో వారికి ఎంతవరకు ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందో ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే hostels విషయం ఉన్నది. పోనీ ఆ గ్రామాలలో దారులుఅయినా సరిగా ఉన్నాయాఅంటె, ఆ గ్రామాలలో దారి తెన్ను లేక వారు ఎన్నో ఇబ్బందులు పడడం జరుగుతున్నది. ఇక మంచినీటి సదుపాయాలు ఏవో చేశారు. అది సంతృప్తికరంగా ఉన్నదని చెప్పక తప్పదు. ఇక **elementary schools** విషయంలో, హరిజన పేటలలో ఉన్నటువంటివి చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి. వాటికి పైకప్పులుకూడా లేక, గోడలు కూడాలేక వాటికి అసలు స్వరూపాలే లేక, ఏ చెట్లక్రిందనో, అరుగులు మీదనో కాలక్షేపము చేసుకొనే పరిస్థితులు **Social Welfare Department**కు సంబంధించి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నాయి. దీన్ని గురించి ఈ **House**లో ఎన్నోపర్యాయాలు మనవి చేసుకొన్నాను. ఇదివరకు, తూర్పుగోదావరి జిల్లాలోను, అనాథపురంలోను, **Middle Schools, High Schools** పుష్కలంగా నిర్మింపబడుతున్న ఈ కాలంలో **Higher Elementary Schools**కు అవకాశాలు లేవు. **Higher Elementary School**లో **public** పరీక్ష **pass** అయినప్పటికీ హిందీలోను, ఇంగ్లీషులోను **pass** కానిదే **IV form**లో చేర్చుకొనేదానికి అవకాశాలు లేవు అనే కారణంచేత **Higher Elementary Schools** ను **Middle Schools** గా **convert** చేయడం జరుగుతూ వచ్చింది. అదేపద్ధతిమీద అనాథపురంలో ఉన్నటువంటి **Higher Elementary School** ను **Middle School**గా **convert** చేశారు. అది నడుస్తూ ఉన్నది. కాని దానికి **building** లేక వారు బాధపడుతున్నారు. అల్లవరం హయ్యర్ ఎలిమెంటరీస్కూలు ఉంది. ఆ స్కూలులో 200 మంది విద్యార్థులు ఉన్నారు. ఆ స్కూలును మిడిల్ స్కూల్ క్రింద కన్వర్టు చేయించమని నాలుగైదు మాసాలక్రిందటే సోషల్ వెల్ ఫేర్ డైరెక్టర్ గారికి, మినిస్టర్ గారికి దరఖాస్తు ఇచ్చుకొన్నారు. అది ఇంతవరకు శాంక్షన్ కాలేదు. ఆ స్కూల్ నుకూడ త్వరలో మిడిల్ స్కూల్ క్రింద కన్వర్టు చేయించమని కోరుతున్నాను. ఎలిమెంటరీ పాఠశాలల్లో మిడ్ డే మీల్స్ ఏర్పాటుచేశారు. అవి బాగానే నడుస్తున్నవి. ఒక బోర్డర్ కు 16 న. పై. చొప్పున ఇవ్వటం జరిగింది. అదెంతవరకు సరిపోతుందో ఆలోచించమని మనవిచేస్తున్నాను. అది 16 న. పై నుండి 20 న. పై లకు హెచ్చించవలసిందిగా కోరుతున్నాను. ఆంధ్ర ప్రాంతంలో ప్రయివేట్ వ్యక్తుల చేతులలో నడుపబడుతూ ప్రభుత్వంనుండి ధనసహాయం పొందుతున్న హాస్టల్స్ 717 ఉన్నవి. అక్కడ ఒక్కొక్క బోర్డర్ కు నెలకు రు. 15 చొప్పున ఇవ్వటం జరుగుతున్నది. అంటే, రోజుకు రు. 0–8–0 అయినదని

మనవిచేస్తున్నాను. ఇంటిఅద్దె, లైటింగ్ చార్జెస్, భోజనసదుపాయం— ఇవన్నీ ఈ ఎనిమిది అణాలనుంచే జరగవలసిఉంటుందని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఈ రు. 15 ఎంతమాత్రం చాలవని, ఇంకో రు. 5 అయినా పెంచి, ఒక బోర్డర్‌కు రు. 20 అయినా ఇస్తే, చాలావరకు ప్రయివేటు హాస్టల్సులోవారికి సదుపాయం చేసినట్లు అవుతుంది. సోషల్ వెల్‌ఫేర్ పాఠశాలలలోని ఉపాధ్యాయులు రిటైర్ కాగానే వారికి పెన్షన్ ఇవ్వటం జరుగుతున్నది. అయితే అది ఒక నిర్ణీతపద్ధతి ప్రకారం, ఒక క్రమపద్ధతిలో అందరికీ ఒకేరకంగా పెన్షన్ ఇవ్వటం అన్నది జరగటంలేదు. మనిషికొకరీతిగా ఈ పెన్షన్ ఇవ్వటం జరుగుతున్నది. వారికి పెన్షన్ ఇవ్వటానికి ఒకపద్ధతి నిర్ణయించాలి. 30, 40 సంవత్సరాలు సోషల్ వెల్‌ఫేర్‌లో పనిచేసి, వృద్ధులై రిటైర్ అయిన ఉపాధ్యాయులు తమ అంత్యదశలో సుఖంగా ఉండటానికి వీలైన మొత్తాలను వారికి పెన్షన్‌గా ఇవ్వాలనికోరుతున్నాను. మాకు ప్రభుత్వంవారు ఇస్తున్న డబ్బు ఏమాత్రం చాలటంలేదని మా స్వజాతీయులవారందరూ గుర్తించిన విషయమే. ప్రభుత్వం ఇచ్చిన స్వల్పమొత్తంకూడ సక్రమంగా వినియోగం కావటంలేదని ఘంటాపథంగా చెబుతున్నాను. ఇది డిపార్టుమెంటల్‌గా దుబారా జరుగుతున్నదితప్ప హరిజనులకు వెనుకబడిన జాతులవారికి ఆ డబ్బు ఉపయోగపడటంలేదు. గత సంవత్సరం కొన్ని హాస్టల్స్‌కు మార్చి 28వ తేదీ హఠాత్తుగా రికగ్నిషన్ ఇవ్వటం, అది అన్యాయమని మేము పిటీషన్ పెట్టటం, వారు ఎంక్వయిరీచేసి, అంతా చక్కగానే ఉన్నదని రిపోర్టు పంపించటం జరిగింది. ఇది చాలా అన్యాయం. డిశంబరు 10 వ తేదీన మా తూర్పుగోదావరిజిల్లా ఎం. ఎల్. ఏ.లం నలుగురము ముఖ్యమంత్రిగారిని, డైరెక్టర్ గారిని కలుసుకొని మా సమక్షంలో హరిజన గ్రాంట్స్ ఏర్పాటుచేయవలసిందని కోరాము. డైరక్టర్ గారుకూడ దానికి అంగీకరించారు. మొన్న ఫిబ్రవరి 18 వ తేదీన వారిని దర్శించి హరిజన గ్రాంట్స్ గురించి కోరాను. "మీరెవరు ఉండనక్కరలేదు; నేను న్యాయంగా చేస్తాను" అని చెప్పటం జరిగింది. వారు 19 వ తేదీ రాత్రి ఈ గ్రాంట్సు వేయటం జరిగిందట. 20 వ తేదీ నేను వెళ్ళి లిస్టు అడిగితే డైరెక్టర్ ఆఫీసులో నాకు లిస్టు ఇవ్వలేదు. ఎవరో మేనేజర్ లిస్టు తీసుకువచ్చి చూపిస్తే, మేము చూడగలిగాము. ఆ విషయం వెంటనే ఫైనాన్స్ మినిస్టర్ గారికి, ముఖ్యమంత్రిగారికి మనవి చేశాను ఆ శాఖకు చెందిన మంత్రిగారికికూడ చెప్పాను. ప్రభుత్వం ఇస్తున్న స్వల్ప డబ్బు అయినా సక్రమంగా హరిజనులకు ముట్టేటట్లుగా చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లారెడ్డి (సుల్తానాబాద్) : అధ్యక్షా, మద్యనిషేధ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన రెండు డిమాండ్సులో సోషల్ వెల్ఫేర్, బ్యాక్ వర్డ్ క్లాసెస్ కు చెందిన డిమాండ్ ను బలపరుస్తున్నాను. కాని ఎక్సైజ్ డిమాండ్ నుమాత్రం నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. మనదేశంలో ఉన్న బీదతనానికి కారణము ఏమిటో మొట్టమొదట మన ప్రియతమ నాయకుడు గాంధీగారు మన అందరిముందర పెట్టినారు. ఒకటి– అంటరానితనము– అస్పృశ్యత. రెండు–సురాపానము. ఈ రెండూ సమాజానికి చీడ పురుగులువంటివి అన్నారు. వాటిని మనం ఎంత త్వరలో వీలైతే అంతత్వరలో తొలగించుకోవాలని మన రాజ్యాంగములోకూడ పొందుపర్చుకున్నాము. అందుకు తాము శ్రద్ధ తీసుకొంటామని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చెబుతున్నవిగాని, శ్రద్ధ తీసుకోవటం లేదు. అందుకు తగిన కార్యక్రమాలు చేపట్టలేదు. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ కు కేటాయిస్తున్న డబ్బు ఏవిధంగా చూసినా సరిపోదు. హరిజన గిరిజన వెనుకబడిన జాతులవారిని కేవలం ఈ డబ్బుతోనే బాగుచేయాలని నేను అనను. హరిజనగిరిజన వెనుకబడిన జాతులవారికి చెందిన కొందరు శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎన్నుకోబడటం జరిగింది. వారు గ్రామాలలోని పేదజనుల దగ్గరకు పోయి సహాయం చేసినట్లు కనుపించదు. వారిని బాగుచేయటానికి ఈ సభ్యులందరు గ్రామాలకు తరలిపోవాలని, వారిని సరైన పద్ధతిలో ఎడ్యుకేట్ చేయాలని మనవిచేస్తున్నాను. తెలంగాణాప్రాంతంలో మద్యనిషేధం అమలుజరపము–ఇప్పుడున్న అత్యవసరపరిస్థితులదృష్ట్యా అమలుజరపటంలేదని అంటున్నారు. మద్యనిషేధం లేని కారణంగా మన రాష్ట్రంలో ఎంత అవినీతి హెచ్చుతున్నదో నేను చెప్పనలవికాదు. డిపార్టుమెంటువారు దుకాణాలను ఆక్షన్ వేస్తున్నారు. అందువల్ల ధనవంతులు ముందుకు వస్తున్నారు. పదిరూపాయలుఉన్నది రు. 100 ఉన్నది వెయ్యిరూపాయలువరకు పెరుగుతున్నది. దుకాణాలమీద పన్ను పెంచుతున్నారుగాని, చెట్లసంఖ్య మాత్రం అంతే ఉంటున్నవి. వస్తున్న మద్యము తక్కువ. త్రాగేవారికి కొద్దికల్లు సారా పోసి వారిని మత్తులో పెట్టాలనే దృష్టితో హైడ్రో క్లోరైడ్ అనే మత్తుపదార్థములను వాడుతూ హెచ్చు డబ్బు సంపాదించబడుతున్నది. త్రాగేవారి సంఖ్య ఎక్కువ అవుతున్నది. ప్రజలు పేదవాళ్లైపోతున్నారు. త్రాగేవారిలో అధికులు ఈ మాల మాదిగులు, హరిజనులు గిరిజనులు ఉన్నారు. వెనుకబడిన జాతులవారియొక్క, హరిజనులయొక్క జీవనప్రమాణం చాలా తక్కువ. వారి ఆర్థికస్థితి బాగుపరచి, వారిని పైకి తీసుకురావాలంటే– తప్పనిసరిగా మద్యనిషేధం అమలుజరపాలి. మద్యనిషేధం అమలు జరపకుండా, వారిని ముందుకు తీసుకుపోవటం సాధ్యంకాదు.

ఇంకా చాలా అన్యాయం జరుగుతున్నది. సూత్రప్రాయంగా అవినీతిని ఒప్పుకున్నాము అని దీనిని కొనసాగనివ్వండి ఏమి చిక్కులేదు. మద్యపాన నిషేధంలేని కారణంగా బీద జనం అనేక లంచాలు యిచ్చుకోవలసి వస్తున్నది. దీనివల్ల excise departmentలో అధికారులు బాగుపడ్డారు. ప్రతి అధికారి బాగుపడ్డాడని నేను అనడం లేదుగాని అధిక సంఖ్యలో బాగుపడ్డారు. మొదటి పరిస్థితులకు యిప్పటి పరిస్థితులకు పోల్చిచూడండి. వాళ్ళ పరిస్థితులు ఏమైపోయినాయో, హరిజనులు బాగుపడలేదు. మధ్య తరగతివాళ్ళు బాగుపడలేదు. శ్రీమంతులు పన్ను చెల్లించుకుంటే వాళ్ళకు ఏమి నష్టంలేదు. గాంధీ సూత్రాలను అవలంబించి బాగుచేయాలి అనుకొన్నప్పుడు మద్యపాన నిషేధం జరగనంతవరకు అది సాధ్యంకాదు. రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వానికి దీనిని గురించి ఒక చిక్కు వచ్చింది. సూత్రాన్ని వారు ఒప్పుకుంటున్నారు. కాని డబ్బు ఎట్లారావాలి అనేది సమస్య అయిపోయిందని అంటున్నారు. నిజమే కావచ్చు కాని అవినీతి పెరిగి పోతూఉంటే అత్యవసర పరిస్థితి దూరమైన తరువాత ఈఅవినీతిని ఒకేసారి నిర్మూలనం చేయాలంటేకూడ సాధ్యంకాదు. పైరులకు చీడపురుగులు తగిలి ప్రతి సంవత్సరం ఎక్కువై పోయినట్లే మానవుని నీతి అంతా చెడిపోయిన తరువాత ఒకేసారి అత్యవసర పరిస్థితి దూరమైపోయిన తరువాత ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినాగాని వారికే చాల కష్టమై పోతుందనీ నేను మనవి చేస్తున్నాను. త్రాగేవాళ్ళ దగ్గరనుంచి పన్ను వసూలు చేస్తున్నాము అంటున్నారు. Prohibition పెట్టి ప్రతివారిమీద కొంతపన్నువేసి నిర్బంధంగా వసూలు చేసినాగాని యివ్వడానికి తయారుగాఉన్నారు. గాని అవినీతి హెచ్చు పెరిగి పోతూఉంటే చూడడానికి యిష్టపడడంలేదు. బహిరంగంగా ప్రతి గ్రామంలో బజారులలో, దుకాణాలలో ప్రతిచోట కల్లు సారాయి అమ్మడం చూస్తూఉంటే చాల కష్టమై పోతూఉంది. ముఖ్యమంత్రిగారుకూడ యిక్కడే ఉన్నారు. ప్రజలను educate చేసే కార్యక్రమం ఒక్కటైనా యివ్వండి లేకపోతే తక్షణమే చర్య గైకొని వచ్చే సంవత్సరమైనా మద్యపాన నిషేధాన్ని తెలంగాణాలో అమలుజరపాలని కోరుతున్నాను. ఎంత తొందరగా అయితే అంతమంచిది. హరిజనులను బాగుచేసేందుకు భూములు పంచినామని అన్నారు. చాల చక్కటి కార్యక్రమం బాగానే ఆలోచించారు. వాళ్ళకుకూడ కొంత భూమి ఉండాలి. చాల రోజులనుంచి కూలి నాలి చేసుకొని ఏమి భూమి లేకుండా ఉండడం మంచిదికాదు. అందరితోపాటు వాళ్ళుకూడ జీవనోపాధి కల్పించుకోవాలి. అయితే మనం పంచిపెట్టిన భూములు ఎంతమందికి ఉచితంగా దొరికినాయి? తెలంగాణా అంతటా వాళ్ళభూములు కొనుక్కున్నట్లు అయింది. అప్పులు తెచ్చుకొని, లంచాలుకూడ చెల్లించుకోలేక పోయినారు. ఇప్పుడు లంచాలు క్రింద ఆ భూములు తాకట్టుపడ్డాయి. మామూళ్ళక్రింద డబ్బు చెల్లించుకున్న తరువాత కాస్తో

కూస్తో ఆ భూములు దొరికినాయి. అవికూడ సక్రమంగా దొరకడంలేదు. ఎన్నో files pendingలో పడిఉన్నాయి. తక్షణమే చర్యతీసుకొని ఆ భూములు హరిజన గిరి జనులకు ఎంత తొందరగా వీలుఉంటే అంత తొందరగా ఈ జమాబందిలో ఆ భూములు దొరికేటట్లు చేయాలని ముఖ్యమంత్రిగారికి, Excise మంత్రిగారికి మనవి చేస్తున్నాను. భూములనుంచి తొలగించినారు అనడం కాదు పట్టాలు కాకుంటే కూడ తృప్తిలేదు. వారు తగిన చర్యలుతీసుకొని లంచాలు తక్కువ చేయనంతవరకు ఈ అవినీతిపోదు. అధికారులు లంచాలు తీసుకుంటూ విచ్చలవిడిగా జీతగాళ్ళను విడిచిపెడుతున్నారు. ప్రతిచోట దుకాణాలు పెడుతున్నారు. నాగరికులైన స్త్రీ పురుషులకు చాలకష్టంగా ఉంటోంది. నేను ఏదో ఒక గ్రామం గురించి చెప్పడంలేదు. ప్రతి గ్రామం విషయం చెపుతున్నాను. తెలంగాణా అంతటా, వారు తిరిగి చూచితే, విచ్చలవిడితనం జరుగుతూ ఉన్నదని. దీనిని తొందరగా దూరం చేయాలని తమద్వారా ముఖ్యమంత్రిగారిని, ఆబ్కారీ శాఖామాత్యుల వారిని కోరుతున్నాను. హరిజనులకు గిరిజనులకు ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా యింతవరకు బావులులేవు. వారు బావులు లేక చాల యిబ్బంది పడుతున్నారు. బావులు జిల్లా పరిషత్ సమితులద్వారా అక్కడ త్రవ్వించాలని ఆదేశాలు ఉండవచ్చుగాని అక్కడ పని సక్రమంగా జరగడంలేదు. ప్రతిగ్రామానికి ఒక బావి యింతవరకు తయారైనట్లు కనబడదు. దాని విషయంలో చాల శ్రద్ధ తీసుకుంటున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పినారు. వారి కార్యక్రమం ఏమిటో నాకు బాగా తెలుసు. ప్రతి గ్రామంలో హరిజనవాడలో ఒక బావి తప్పకుండా ఉండాలని వారు మనముందు చాలసార్లు చెప్పినారు. అటువంటి ఆజ్ఞలుకూడ ఉన్నాయి. కాని అక్కడ పనిసాగి బావుల త్రవ్వకం జరగడంలేదు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ–సౌత్):—అధ్యక్షా, మహాత్మ గాంధిగారు మనదేశంలో నాయకత్వం వహించి నప్పటినుంచి వారు జాతికి ప్రసాదించిన అతి ముఖ్యమైన కార్యక్రమాలలో మద్యపాన నిషేధం ఒకటి. అంటరానితనం నిర్మూలన ఒకటి. ఖాదీని గురించిన సమస్య మనఎదుట లేదు. దానిని గురించి మనం చెప్పుకోవలసిన పనిలేదు. మన రాజ్యాంగంలోకూడ వీటన్నిటిని directive principles ద్వారా పొందు పరచడం మనకు తెలిసిన విషయమే. అయితే ఈ రెండు ఎంతవరకు సఫలీకృతం అయిన దనేది ఆలోచించవలసి ఉన్నది. మద్య నిషేధం గురించి తీసుకున్నట్లతే ఒక అంచనా ప్రకారం నేడు మనదేశంలో 100 కి 6 మంది త్రాగేవారు ఉన్నారని ఒక expert గారు చెపుతున్నారు. అమెరికా ఇంగ్లండు దేశాలలో 100 కి 60 మంది త్రాగుబోతులు ఉన్నారని తెలుస్తున్నది 100 కి 6 మంది త్రాగేవారు.

ఉండే మనదేశంలోనే యిది జయప్రదం కాకపోతే ఇంకెక్కడ prohibition జయప్రదం అవుతుందో ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఎందుకు జయప్రదం కాలేదు అని అడుగుతున్నారు. నేను మొదట మనవి చేసినట్లుగా ఈ కార్యక్రమం మహాత్మాగాంధిగారు యిచ్చారు. మహాత్మాగాంధిగారు యిచ్చిన 18 సూత్రాల నిర్మాణ కార్యక్రమంలో నుంచి యిది తీసుకోబడింది. ఇది ఒక ప్రధానమైన అంశం. పరిపాలన వికేంద్రీకరణ, ఉత్పత్తి వికేంద్రీకరణ యివి రెండు ప్రవేశపెట్టి దానితోపాటు మద్యపాన నిషేధముకూడ వికేంద్రీకరింపబడిన పరిపాలనకు అప్పజెప్పినట్లయితే ఇది చాలవరకు ఈ 10 సంవత్సరాలలో జయప్రదం అయ్యేదేమోనని ఆశిస్తున్నాను. మన దేశంలో పరిపాలన దక్షత కలిగినవాడు అని కీర్తిపొందిన రాజగోపాలాచారిగారు 1939లో మద్రాసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్యపాన నిషేధం ప్రవేశపెట్టారు. F. W. డిక్సన్ I. C. S. Officerను పరిపాలన దక్షతగలవాడు అని పేరుతో పొందిన వారిని prohibition directorగా పెట్టినారు. అప్పటి ఫలితాలు యిప్పటి ఫలితాలు పోల్చి చూచినట్లయితే చెప్పకోతగ్గ మార్పుఏమీ లేదు. ఆ కాలంలో పరిపాలన దక్షత రాజగోపాలాచారిగారికి ఉన్నదని అనుకుంటే ఈ రోజులలో మన ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు పరిపాలన దక్షుడు, సిద్ధి సంకల్పుడు అనే ప్రతీతి వచ్చినమాట అతిశయోక్తి కాదు. ఎందుకు విజయం కాలేదు అంటే decentralised administrationలో సఫలీకృతం కావలసిన prohibitionను bureaucratic system of administrationలో పొందు పరచి నందువల్ల ఇది సఫలీకృతం కాలేదని నా అభిప్రాయం. పంచాయితీ రాజ్యస్థాపన జరిగింది. కనుక prohibition ను పంచాయితీలకు అప్పజెప్పినట్లయితే చాలవరకు జయప్రదం అవుతుందేమోనని నా అభిప్రాయం. అన్ని పంచాయితీలకు ఏకకాలమందు అప్పజెప్పినట్లయితే ఫలితాలు రావడానికి అవకాశం ఉండదు అని అనుకుంటే అనుకోవచ్చు. మనం అనేకరంగాలలో ప్రయోగాత్మక స్కీములు అని చెప్పకుంటున్నాము అలాగే ఒక జిల్లాలోనో ఒక సమితి ప్రాంతంలోనో లేకపోతే అభ్యుదయం చెందిన పంచాయితీకు ప్రభుత్వం బహుమతులు యివ్వడం జరుగుతోంది, అలా అభ్యుదయంగా, ఆదర్శప్రాయంగా పనిచేస్తున్న పంచాయితీలకైనా prohibition enforcement అప్పజెప్పి వాటి ఫలితాలను evaluate చేస్తే బాగా ఉంటుందేమోనని నేను అభిప్రాయ పడుతున్నాను.

మరొక విషయం దీనివలన డబ్బునష్టంఅవుతున్నది అంటున్నారు. ఒక రకంగా చూస్తే డబ్బు నష్టం ఏమీ జరగడంలేదని నా అభిప్రాయం. ప్రొహిబిషన్‌వల్ల వచ్చే ఎక్సయిజ్ రెవిన్యూ నష్టాన్ని పూడ్చటానికి శ్రీమాన్ రాజగోపాలాచారిగారు ఆనాడు

అమ్మకం పన్నును ప్రవేశపెట్టారు. ఇటీవల ఒక గౌరవ సభ్యుడు అడిగినప్రశ్నకు మంత్రిగారు జవాబు చెబుతూ ఆంధ్రప్రాంతములో ప్రొహిబిషన్ ప్రవేశపెట్టి నందువల్ల 5 కోట్ల చిల్లర ఆదాయం నష్టమవుతున్నది అన్నారు. అయితే అమ్మకంపన్ను మూలంగా రాష్ట్రం మొత్తంమీద 12 నుండి 14 కోట్లవరకు వస్తున్నది. (ఆంధ్రలో 7 కోట్లవరకు, తెలంగాణాలో మిగతాది వస్తున్నది). తెలంగాణాలో ప్రొహిబిషన్ అమలు జరిపితే 10 కోట్ల నష్టం వస్తుంది అన్నారు. తెలంగాణాలో ప్రవేశపెట్టే ఆలోచన ఎలాగూ లేదు కాబట్టి ఆంధ్రలో వచ్చే నష్టంకంటే అమ్మకం పన్నులో లాభం ఎక్కువగా వస్తున్నది అనే విషయం అంకెలవల్ల తెలుస్తుంది. ఆమేరకు అమ్మకం పన్నులో రిలీఫ్ యివ్వవలసిందిగా ఆర్థిక మంత్రిగారిని నేను కోరుతున్నాను. రేపు 29వ తేదీన 'రేషనలైజేషన్ ఆఫ్ సేల్సుటాక్సు' అనే బిల్లు సభముందుకు తీసుకువస్తున్నారు. కాబట్టి ఆ సందర్భంలో ఈ రిలీఫ్‌గూర్చి ప్రస్తావించవలసిందిగా కోరుతున్నాను.

ఇక మిగతా సంక్షేమ తరగతులగూర్చి చూసినప్పుడు—ఆనాడు ప్రకాశంగారు ఒక కోటిరూపాయలు హరిజన సంక్షేమంకొరకు కేటాయిస్తే దానికి అప్పుడు కాంగ్రెసు అధ్యక్షులు యిది చాలా ఆదర్శవంతమైన బడ్జెటు అని కొనియాడుతూ ఉత్తరం వ్రాసిన సంగతి తమకు తెలుసు. ఈనాడు 7 నుండి 10 కోట్లవరకు ఈ ఖర్చు జరుగుతున్నది. ఫలితాలు చాలా సంతృప్తి కరంగానే వున్నవని మనవిజేస్తున్నాను. అయితే పదిహేను సంవత్సరాలలో నూటికి నూరుపాళ్ళు ఫలితాలను సాధించడం ఎంత గొప్ప ప్రభుత్వానికి సాధ్యమయ్యే విషయంకాదు. ఇంత ఫలితాన్ని సాధించిన ప్రభుత్వాన్ని, ప్రభుత్వోద్యోగులను కూడ నిజంగా అభినందించవలసివున్నది. నాముందు అనేక మంది హరిజన శాసన సభ్యులు మాట్లాడుతూ యీడబ్బు దుర్వినియోగం అవుతున్నది. అధికార్లలో లంచగొండితనం పెరిగిపోతున్నది, ఈ డబ్బు హరిజన గిరిజన అభివృద్ధికి ఉపయోగ పడడంలేదు అని అంటున్నారు. బాధ్యతగల సభ్యులు ఎలాంటి ఆరోపణలు చేసినా దీని విషయమై ఒక కమిటీని నియమించి ఈరంగములో ఏవిధంగా పనులు జరుగుతున్నవో భోగట్టా అంతా సభముందు పెట్టిస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వంవారు నడుపుతున్న సబ్సిడైజ్డు హాస్టల్సు వున్నవి. హరిజనులు నడుపుతున్న హాస్టల్సు ఉన్నవి. ఆ రెండు హాస్టల్సులో విద్యార్థులకుయిచ్చే ఆహారాన్ని వైద్యుడుగా నేను పరిశీలించడం జరిగింది. అనేకమంది విద్యార్థులు నా వద్దకు వైద్యసలహా కొరకు వచ్చినప్పుడుగాని, నేను హాస్టలుకు వెళ్ళినప్పుడుగాని చేసిన పరిశీలన ప్రకారం ఆ ఆహారంలో న్యూట్రిషనల్ వాల్యూ చాలా తక్కువగా వున్నదనే విషయాన్ని చాలావిచారకరంగా చెప్పవలసివస్తున్నది.

ఆవిద్యార్థులు తమ యింటివద్ద తినే ఆహారానికి, హాస్టల్సులో యిచ్చే ఆహారానికి తేడా ఏమైనా వున్నదా; హాస్టల్సులో యిచ్చే ఆహారంలో విటమిన్స్ ఏమైనాఉంటున్నాయా, న్యూట్రిషన్ వాల్యూ ఏమైనా వుంటున్నదా అనే విషయాలు చూడవలసివుంది. డైరెక్టర్ ఆఫ్ న్యూట్రిషన్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్‌లో వున్నది. ఈ మెను వారికి పంపి పరిశీలింపజేయిస్తే తెలిసిపోతుంది. ముఖ్యంగా మజ్జిగగురించి చెప్పవలసివుంది. ఆరోజుల్లో శాసనసభలో ఎంతో గల్లంతు ఈ విషయమై జరిగిన సంగతి తమకు తెలుసు. మన హాస్టల్సులో మజ్జిగ యివ్వడంలేదని తెలుస్తున్నది. ఈ డైట్‌లో మార్పు తీసుకువచ్చేందుకు ప్రస్తుతం యిస్తున్న మెను డైరెక్టర్ ఆఫ్ న్యూట్రిషనల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారికి పంపించి వారి పరిశీలనకు అనుగుణంగా ప్రభుత్వం దీనిని సవరిస్తుందని ఆశిస్తున్నాను. సబ్సిడైజ్డు హాస్టల్సు సంగతి తమకందరికీ తెలుసు. 'సబ్సిడీ' అంటే హాస్టలునడిపేవారు కొంత సొమ్ము పెట్టి హాస్టలు నడుపుతూంటారు. వారివద్దనున్న స్థోమతులకు డబ్బు యిస్తుంటారు. ఈ సబ్సిడీ దుర్వినియోగం అవుతుందా, సద్వినియోగం అవుతుందా అనే విషయం పరిశీలించడానికిగాను యిందాక నేను చెప్పినట్లుగా ఒక కమిటీని నియమించి తెలుసుకుంటే ఇలాంటి ఆలోచనలు రావడానికి అవకాశం తక్కువగా వుంటుందని మనవిచేస్తూ ఈ అవకాశం కలగజేసినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. చివరిగా మరొక్క విషయం మిగిలిపోయింది. అదికూడా మనవిచేసి సెలవు తీసుకుంటాను.

ఎక్సయిజ్ డిపార్టుమెంటుకు సంబంధించి మెడిసినల్ అండ్ టాయిలెట్ యాక్టు ఒకటి ఉన్నది. దానిక్రింద మందులమ్మే (Chemists) ప్రతివారూ హెచ్- లైసెన్సు తీసుకొనవలసివుంది. ఈలైసెన్సు ఫీజుగా 50 రూపాయలు వసూలుచేస్తున్నారు. కాని ఆలైసెన్సు ఎట్లా అమలుజరుపుకోవాలోమాత్రం వారికి చెప్పేవారెవరూలేరు. ప్రొహిబిషన్ ఆఫీసర్‌గాని, కమీషనర్‌గాని ఎవరూ వారికి సహాయకారిగా వుండడంలేదు, మెడిసినల్ అండ్ టాయిలెట్ ప్రెపరేషన్సులో ఆల్కహాల్ లేనిదానికి ఎక్సయిజ్ సుంకం ఏమీ యివ్వవలసిన పనిలేదని చెప్పారు. అది మంత్రిగారు అందజేసిన పత్రంలో కూడా వున్నది. తమరు అనుమతిస్తే అది చదివి వినిపిస్తాను.

"In the case of medicinal and toilet preparations which contain alcohol in the final product, duty is levied on the alcohol contained in it as per the provisions of the Medicinal and Toilet Preparations Act which is a Central Act. But when the final pro-

duct does not contain any trace of alcohol, the alcohol being destroyed in the process of manufacture, no levy under the Medicinal and Toilet Preparations Act can be made ''

అని ఈవిధంగా స్పష్టంగా ఈపత్రంలో తెలియజేసారు. కాని ఆచరణలో ఏమిజరుగుతున్నదో చూడండి. ప్రతిజిల్లాలో ఎక్సయిజ్ వుద్యోగులు వెళ్ళి విధిగా ప్రతి కెమిస్టుకుకూడా 50 రూపాయిలు తీసుకొని లైసెన్సులు యిస్తున్నారు. వారు లైసెన్సులు పొందినతరువాత సంవత్సరం ఆఖరులో మరల ఉద్యోగస్తులు వచ్చి 'మీరు సక్రమముగా దీనిని అమలుజరపలేదుకాబట్టి మీ లైసెన్సు కాన్సిల్ చేస్తున్నాం' అంటున్నారు. వారు ఏవిధంగా దానిని అమలుచేయాలో ఒక్కరూ వారికి చెప్పడంలేదు. అందువలన జిల్లాలలోని ఉద్యోగులకు యీవిషయంలో స్పష్టమైన వుత్తర్వులు యివ్వవలసినదిగా మంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :–అధ్యక్షా, ప్రభుత్వంవారు సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం 3 కోట్ల 38 లక్షల 96 వేల రూపాయిలు కేటాయించినందుకు సంతోషం. వెనుకబడినజాతులక్రింద యింకా కొన్నికులాలను కలిపారు. అప్పుడు యీ పద్దులో కేటాయించిన మొత్తం చాలదని మనవిచేస్తున్నాను. గిరిజనుల అభివృద్ధి ఎక్కువ శ్రద్ధతీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతున్నదిగాని, మన్యప్రాంతాలలో ఎటువంటిసదుపాయాలు చేయడంలేదు. అందువలన ప్రభుత్వోద్యోగులు అక్కడికి రావడానికి వెనుకాడుతున్నారు. తిండి సరిగా దొరకదని, మలేరియా వస్తుందని సరియైన సౌకర్యాలు లేవని భయపడుతున్నారు. ప్రభుత్వం కేటాయించే మొత్తాలుకూడా ఆప్రాంతంవారి క్షేమానికి ఉపయోగించడంలేదు. ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా అక్కడి దినుసులను కొని మార్కెట్టుకు తీసుకువచ్చి అమ్మిస్తున్నారు. వ్యాపారస్థుల మోసంనుండి వీరిని రక్షించడానికి యిది యేర్పాటు చేశారు. ఇది మంచిదే. ఆఫీసర్సు లారీలు, జీపులలోవెళ్ళి అవి కొంటున్నారు. రైతులదగ్గరనుంచి కొని ఆఫీసర్స్ వెంటనే అదే మార్కెటులో ఎక్కువలాభాలకు అమ్ముతున్నందువల్ల మన్యవాసులు తాము పండించిన పంటను యీ ఫినాన్సు కార్పొరేషనుకు అమ్మక దొంగతనంగా అమ్ముకుంటున్నారు. నా ప్రత్తిపాడు నియోజకవర్గంలో 46 మన్యపుగ్రామాలు వున్నాయి. అక్కడ వున్న రెండు మార్కెట్స్‌కు నేను వెళ్ళాను. ఫినాన్స్ కార్పొరేషను మేనేజరుతో డిస్కస్ చేశాను. వారు మన్యవాసులు తాము దినుసులను కార్పొరేషన్ ద్వారా అమ్మించే ప్రయత్నం చేయండి అని నన్ను అడిగారు. అప్పుడు మన్యవాసులనందరినీ

సమావేశపరచి అడిగితే వారు అయ్యా, మాకు తూకంలో వర్తకులు అన్యాయం చేయడం లేదు. కాని ప్రభుత్వం నియమించిన యీ ఫినాన్స్ కార్పొరేషనువారు మాదగ్గర చౌక ధరలకు కొని వర్తకులకు వెంటనే ఎక్కువ లాభాలకు అమ్ముకుంటున్నారు. అందువల్ల మాకు వారికమ్మడానికి యిష్టంలేదు అన్నారు. ప్రభుత్వమునకు మాకు ఉపకారం చేయాలనే ఉద్దేశం వుంటే మాకు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోడానికి అవకాశం కల్పించాలి. కాబట్టి వారు నిర్బంధించి పన్నురూపంలో వసూలుచేసేటట్లు, అధికారం చెలాయించకుండావుంటే మాకు అదే చాలు అని చెప్పారు ఫినాన్స్ కార్పొరేషను వారు మన్యవాసులు అమ్మే దినుసులు వారి యిష్టంమీదనే కొనాలి కాని బలవంతంచేయ డానికి వీలులేదని ఆ రూల్సు కొంచెం సడలించాలి. మేము కొంత ఏరియా లీజుకు తీసు కున్నాము, అక్కడపండించిన దినుసులు మేమే కొని అమ్మాలికాని వారు ప్రత్యేకంగా అమ్మడానికి వీలులేదు. అట్లాచేస్తే మేము విధించే చీటీడబ్బు చెల్లించాలి అని చెబు తున్నారు. మన్యవాసుల క్షేమంకోసం ప్రభుత్వం యీ ఫినాన్స్ కార్పొరేషను ఏర్పాటు చేసినప్పుడు వారి స్వేచ్ఛావ్యాపారానికి భిన్నంగాకుండా, కార్పొరేషను మెంబర్స్, అధికారులు సక్రమంగా ప్రవర్తించేటట్లు ప్రభుత్వం తెలియపరచాలని కోరు తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి 16 సంవత్సరాలయినప్పటికీకూడ ప్రభుత్వం వాటి నింతవరకు మన్యగ్రామాలుగా డిక్లేర్ చేయలేదు. 46 గ్రామాలున్నాయి మేము ముఖ్యమంత్రిగారికి వ్రాసుకున్నాము. వారు దయతో మాకోరిక ప్రకారం డిపార్టుమెంటు సెక్రటరీకి పంపించి, రికమెండ్ చేయించి, సెంట్రలు గవర్నమెంటుకు పంపారని తెలియ జేశారు. చాల సంతోషం. ఇందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. సెంట్రలు గవర్నమెంటు ఆమోదంపొంది ఆ 46 గ్రామాలు డిక్లేర్ కావాలంటే చాల కాలం పట్టుతుంది. మన్యవాసులకు ప్రభుత్వం యిచ్చే సౌకర్యాలు వీరికికూడ అందే టట్లు ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ అజాగ్రతవల్లనే ఆ 46 గ్రామాలు ఇంతవరకు డిక్లేర్ కాకుండా ఉండిపోయాయి కాబట్టి అవి డిక్లరేషన్ పొందేలోపున మన్యవాసులకిచ్చే సౌకర్యాలు యివ్వాలని కోరుతున్నాను. హరిజనుల ఇండ్లస్థలాల విషయం పంచాయితి సమితులకు, జిల్లాపరిషత్తులకు అప్పజెప్పారు. అవి గ్రామాలలో పార్టీకక్షలదృష్ట్యా వెనుకబడ్డ కులాలకు, హరిజనులకు ఎక్కువసౌకర్యాలు చేయలేక పోతున్నారని చెప్పడానికి విచారిస్తున్నాను. హరిజనుల నివాసస్థలం విషయంలో జిల్లా పరిషత్తుకు సంబంధంలేకుండా జిల్లా కలెక్టరు ఆధ్వర్యంక్రిందనే వుంచితే న్యాయం జరుగుతుందని మనవిజేస్తున్నాను. మన్యగ్రామాలలో మంచినీటి వసతులు పంచాయతీ సమితులద్వారా కలిగించుకోవాలంటే శ్రమదానం యివ్వవలసివస్తోంది. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుద్వారా కొండగ్రామాలలో నివసించే ప్రజలకు మంచినీటి వస

తులు కల్పించడానికి పూనుకొని ఎలాట్ మెంట్స్ శాంక్షను చేయాలని కోరుతున్నాను. వెనుకబడ్డ కొన్ని జాతులకు సాంఘిక సంక్షేమం పేరుతో కొన్నికోట్లు కేటాయించి, ఖర్చు చేస్తున్నందుకు సంతోషం. కాని కులాలవారిగా వెనుకబడినవారని కాకుండా అన్ని కులాలలోవున్న బీదప్రజలకు సహాయంచేయడం చాల న్యాయమని మనవి చేస్తున్నాను. మిగతా విషయాలలో సమానంగా చేయలేకపోయినా విద్యార్థులు చదువుకొనేటప్పుడు స్కాలర్‌షిప్స్ వగైరా యివ్వడంలో ఫార్‌వర్డ్ క్లాస్, బాక్‌వర్డ్‌క్లాస్ అనే తారతమ్యం లేకుండా అన్ని కులాలలోని పేదవారికి ఈ అవకాశం యిచ్చి ప్రజల మన్ననలు పొందవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. నంజప్ప (పలమనేరు):-అధ్యక్షా, గౌరవనీయ సాంఘిక సంక్షేమ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ హరిజన వెల్‌ఫేర్ పద్దును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు—వీరికి సహాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు వారికి అభివందనలు, ధన్యవాదాలర్పిస్తున్నాను. దీని మీద అనేకమంది సభ్యులు మాట్లాడారు. జిల్లా పరిషత్తుల యాజమాన్యం క్రింద సాంఘిక సంక్షేమం ఉండడం అంత బాగా లేదని అంటున్నారు. సంక్షేమశాఖను జిల్లా పరిషత్తునుంచి వేరు చేయాలని కోరుతున్నాను. ఇట్లాచేస్తే హరిజనులకు, గిరిజనులకు వెనుకబడ్డవారికి బావుల త్రవ్వకం, బంజర్లుయివ్వడం మున్నగు సహాయాలు లభిస్తాయి. ఇప్పుడు ఈ సౌకర్యాలు వారికి అందడంలో లోపాలు వున్నాయి. చిత్తూరుజిల్లాలో 1962–63 సంవత్సరంలో హరిజనులకు బావుల త్రవ్వకం గురించి యిచ్చిన 12 వేల రూపాయలు లాప్స్ అయిపోయింది. రెండు, మూడు కమ్యూనిటీ హాల్స్ శాంక్షను చేశారుగాని అవికూడ పూర్తి కాలేదు. ఒక స్కీము శాంక్షను అయి డబ్బు ఖర్చు చేసినా ఇప్పటికి రెండు మూడేళ్లయినా ఆ పనులు పూర్తి కాలేదంటే చాల విచారం వేస్తోంది. మూడవ ప్రణాళికలో హరిజనులకు 70 కోట్ల రూపాయలు ఖర్చుచేయబడుతోంది. ఈ సొమ్ము మంచి ఉద్దేశంతోటే ప్రభుత్వం యిస్తున్నది. ఇది సక్రమంగా ఖర్చు అయి, వారికి ఫలితం అందేటట్లు చూడాలని కోరుతున్నాను. పంచాయితీ సమితులలో ఆ ప్రెశిడెంటు తనకు కావలసినవానికో, ఎలక్షనులో తనవైపు పని చేసిన వానికో కాంట్రాక్టు యివ్వడం జరుగుతుంది. ఆ కంట్రాక్టరు ప్రెశిడెంటు అండన వుండి పనులు పూర్తిచేయలేక పోతాడు. ఆడబ్బు లాప్స్ అయిపోతుంది.

కాలనైజేషన్ స్కీము క్రింద గృహ నిర్మాణానికై ప్రభుత్వం చాలా గ్రామాలలో సహాయం చేస్తోంది. ఆ స్కీము సక్రమంగా పనిచేయుటలేదని చాలావరకు రుజువైనది. దాని బదులు ప్రతిగ్రామంలోను సంవత్సరానికి ఒకటి రెండు ఇండ్లు కట్టుకోడానికి ప్రభుత్వం ధన సహాయం చేస్తే—ఎంతవరకు పని అయితే అంతవరకు ప్రభు

త్యోద్యోగులు పైకం ఇస్తూ పూర్తి అయేసరికి పైకం అంతా చెల్లించే పద్ధతిలో సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Welfare డిపార్టుమెంటులోని ఉద్యోగులు హారిజనులంటే ఆదరాభిమానాలు కలిగినవారై ఉండాలి కాని ఏదో జీతంకోసం కాలం గడిపేవారివల్ల ప్రయోజనం లేదు. ఆఫీసర్లలో కూడా కులతత్వాలు పెట్టుకొని హాస్టల్సులో కలిసిమెలిసి పనిచేయలేని ఆఫీసర్లున్నారు. అంటరానితనం అనేది పట్టణ ప్రాంతాలలో కొంతవరకు పోయినా గ్రామీణ ప్రాంతాలలో ఇంతవరకు పోలేదు. చట్టబద్ధంగా విశాలదృక్పథంతో చర్యలు తీసుకోవాలని ఆ విశాల దృక్పథం అగ్ర జాతులలో కలిగించేందుకు ప్రభుత్వం తోడ్పడాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎస్. ఆర్. దాట్ల (అత్తిలి):- అధ్యక్షా, ఎక్సైజ్ డిమాండ్లు, సోషల్ వెల్ఫేరు డిమాండు కలిపి తీసుకురావడం వల్ల కొన్ని చిక్కులు ఏర్పడుతున్నాయి. ఒకే మంత్రిగారు అయినంతమాత్రం చేత వేరువేరుగా డిమాండ్లు ఎందుకు తీసుకురాకూడదో తెలియదు. ఎక్సైజ్ డిమాండుకు సంబంధించి మద్యపాన నిషేధచట్టం ఏమీ మేలుచేకూర్చలేదని పైగా అనేక అనర్థాలను తెచ్చిందని కాబట్టి దానినిరద్దు చేయాలని మేము పదేపదే చెబుతున్న విషయం, దానిని ప్రభుత్వం నిరాకరించడం కూడా సామాన్యమై పోయింది. ఇపుడు తిరిగి ఆ పాత పాటలోనికి పోదలచుకోలేదు. గౌరవసభ్యులు చలపతిరావుగారు మాట్లాడుతూ మనదేశంలో త్రాగేవారిసంఖ్య 6% అని అన్నారు. దేశం సంగతి నాకు తెలియదుకాని మన రాష్ట్రంలో 1947 లో మద్రాసు ప్రభుత్వం వారి లెక్క ప్రకారం 22% అని దరిమిలా 1957 లో 47% కు పెరిగిందని తెలుస్తుంది. ఇపుడు లెక్కలనే తీస్తే 6 నకు సున్న చేర్చవలెనేమో ప్రభుత్వం ఒక కమిటీ వేస్తే మన అందరి అనుమానం తీరిపోతుందని ఆ పని చేయాలని నా కోరిక.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :- 6% అని నేను చెప్పిన అంకె ఇండియన్ ఎక్స్‌ప్రెసు సంపాదకులు ఫ్రాంక్ మొరేస్‌గారి అంకె అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఆర్. దాట్ల:—అది తప్పు, నేను చెప్పిన లెక్క 1948 లో మద్రాసు ప్రభుత్వంవారు మనం కలిసి ఉన్నప్పుడు చేసిన ప్రకటన. కావాలంటే నేను reference ఇవ్వగలను. గత శాసనసభ సమావేశానికి ఈ సమావేశానికి మధ్యలో ఈ చట్టం విషయంలో వచ్చినమార్పులను తెలియచేయ దలచుకున్నాను. ఒకవైపు రైతు

లపై పన్నులు రద్దు మరొకవైపు యుద్ధ అవసరం రీత్యా అదనపు పన్నులువేసి ప్రజానీకాన్ని బాధించే బదులు ఈ దండగమారిన మద్యనిషేధచట్టం ఎందుకు రద్దుచేయకూడదనే వాతావరణం విపరీతంగా పెరిగిపోయింది. దీనిని రద్దుచేయాలని ప్రజాభిప్రాయంలో విపరీతమైన మార్పు వచ్చిందనే సంగతిని గమనించాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. పార్టీ డిసిప్లిన్ వల్లనే మద్యనిషేధ చట్టాన్ని ఇక్కడ కాంగ్రెసు సభ్యులు బలపరుస్తున్నారని వారే బైటకుపోయి రద్దు అవడం ఇష్టమే అంటున్నారని మేము అంటే నిరాకరించేవారు, దానిని రద్దుచేయాలని కాంగ్రెసులోనే అశేష మెజార్టీతో శాసనసభ్యులందరు కలిసి సంతకాలు పెట్టిన సంగతి తెలిసిన తరువాత మేము చెప్పింది ఎంత సత్యమో తెలిసిపోయింది. ఈ సారి శాసనసభ జరిగేటప్పటికి రద్దయి పీడ పోతుందని డబ్బు వస్తుందని అందరూ ఆశించారు. అదంతా మంత్రుల సమావేశమైన తరువాత గాలిలో ఎగిరిపోయింది. కాంగ్రెసువారు ప్రవేశపెట్టిన చట్టాన్ని వెనుకకు తీసుకోవడానికి ప్రతిష్ట అడ్డుపెట్టుకోక, సాధు సుబ్రహ్మణ్యంగారి వంటి ప్రజలలో సంబంధం లేనివారి మాటలకు భయపడక దీనిని వెంటనే రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నీరా సొసైటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. నాకు నవ్వు వస్తోంది. చంటిపిల్లలు బువ్వలాట లాడుకుంటూంటారు ఏ బరాణీనో పెట్టుకొని అదేఅన్నం, అదేకూర, అదేపులుసు, అని ఆడుకుంటూంటారు. అలా వుంది ప్రభుత్వ విధానం, నీరాషాపులను వేలంపెట్టే బదులు కనీసం కల్లుమీదనైనా నిషేధం తొలగించండి. దానితో ప్రభుత్వానికి ఆదాయం రావడం, గీతకార్మికుల శ్రేయస్సుకు దోహదం కలిగించడం, కనీసం అనధికారంగా అశాస్త్రీయమైన సారాత్రాగి ఆరోగ్యం పాడుచేసుకునే ఆంధ్ర ప్రజానీకాన్ని కాపుసారానుంచి రక్షించడం జరుగుతుంది. నీరా సొసైటీలు వేలం వేస్తామని అన్నారు. వివరాలు లేకుండా లోతుకు పోవడం సరియైనది కాదు. ప్రధాన విషయం ఒకటి గమనించాలని కోరుతున్నాను. నీరా విషయంలో ఇపుడుకల్లుకు ఉంచినరూల్సు యధాతధంగా ఉంచి పాటపెట్టడం వల్ల ఎంతమాత్రం ఉపయోగం లేదు. ఆ రూల్సులో 7 వ దాని ప్రకారం ఉదయం 7 గంటలు మొదలు మధ్యాహ్నం రెండు గంటల వరకే అమ్మాలి. రెండు గంటల తరువాత అమ్మకూడదు. దానిని పారబోయాలని రూలున్నది. త్రాగేవారందరు సాయంకాలమే త్రాగుతారు. ఇటువంటి రూలును సడలించాలి. ఇక unfermented stage అంటే ఏమిటి ? క్షణక్షణం ferment అవుతూనే ఉంటుందనేది తెలిసిన విషయమే, దీనికి ఒక డిగ్రీ దాటకూడదని అనాలి. ఆఫీసర్లకు రహస్యంగా ఇచ్చిన ఉత్తరువులేమంటే 7 డిగ్రీలవరకు ఒప్పుకోవచ్చునని. ఇది నిత్యం జరుగుతూనే ఉంటుంది. 10 నుంచి 12 డిగ్రీల వరకు పెట్టి ఆ పరిస్థితిలోనే నీరా వేలం పెట్టాలి కాని లేకపోతే సాధ్యం కాదు రూల్సుకు భిన్నంగా ఉండే tappers ను పట్టుకోవడానికి కాని

ప్రభుత్వానికి డబ్బు రావడానికి కాని అవకాశం ఉండదు. ఇటువంటి విషయాలలో Houseను confidence లోనికి తీసుకోవాలి. స్టాండింగ్ కమిటీ వేసుకుని దానిసలహా ప్రకారం చేసినా అభ్యంతరం లేదు. ప్రతిపక్షంలోని ముఖ్యులను సమావేశపరచి వారి సలహాలు తీసుకోవచ్చును. ఏమైనా ఈ house ను confidence లోనికి తీసుకుని చేయాలి. తరువాత. ఒక్క డబ్బునే దృష్టిలో పెట్టుకుని చేయకూడదు. గీత కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకోవాలి. ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల తరువాత గీత కార్మికులు, నేత కార్మికులు ప్రధానమైనవారు. వారికి ఇపుడు స్వర్ణకార్మికులు కలిసినారు. వారి వృత్తులు పోతున్నాయి. వారి శ్రేయస్సును దృష్టిలో పెట్టుకోవాలి. ఇటువంటి మార్పులు జరుగుతున్నప్పుడు tappers సంఘాల ప్రతినిధులను పిలిచి సమావేశపరచి ఆఫీసర్లను సంఘ ప్రతినిధులను కలిపి చర్చించి ఎటువంటి మార్పులు తేవాలో నిర్ణయించుకోవాలి. దీనిని ఆర్థిక దృష్టితోనే కాకుండా tappers దృష్టితో కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

Mr. Speaker:-The House now stands adjourned to 8-30 a. m. tomorrow.

1—30 p. m.

(The House then adjourned till Half-past Eight of the clock on Saturday, the 16th March 1963.)

APPENDIX

ఆబ్కారీ మద్యనిషేధ శాఖ

నిర్వహణను గురించిన వివరణ

1962–63

మద్యనిషేధం

ఆబ్కారీ, మద్యనిషేధశాఖ పరిపాలన వివరణ

1. మద్యనిషేధం:— ఆంధ్రప్రాంతంలో, ఏవో కొన్ని ఏజెన్సీ ప్రాంతాలు మినహా, అన్ని జిల్లాలలోను మద్యనిషేధం అమలునందున్నది. తెలంగాణాలో నిషేధమింకా అమల్లోకి రాలేదు. ప్రస్తుత అనాంతర పరిస్థితి దృష్ట్యా 1963–64 అబ్కారీ సంవత్సరంలో ప్రభుత్వం ప్రస్తుత విధానంలో ముఖ్యమైన మార్పులేమీ చేయదలచలేదు. కాబట్టి తెలంగాణా ప్రాంతంయధాతథంగానే ఉంటుంది. హైదరాబాదు అబ్కారీ చట్టం ఆ ప్రాంతం విషయంలో వర్తిస్తునే ఉంటుంది. మద్య నిషేధమున్న ప్రాంతాలలో నిషేధ శాసనాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు పరచేటందుకు అవసరమైన సమస్త చర్యలనూ తీసుకోవాలని ప్రభుత్వం అనుకొంటున్నది. కాబట్టి మద్యనిషేధ నేరాలకు, వాటిని తిరిగి చేసినందుకు ఇంకా కఠినమైన శిక్షలు నిర్ణయిస్తూ మద్యనిషేధ చట్టాన్ని సవరించేందుకొక ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

2. రాష్ట్ర మద్యనిషేధ సలహామండలి:— మద్యనిషేధ శాసనాన్ని ఇంకా కట్టుదిట్టంగా అమలు జరిపే విషయంలో అనధికారుల సహకారాన్ని స్వీకరించే నిమిత్తం ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకొన్నది. ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర మద్యనిషేధ సలహా మండలిని ఏర్పాటుచేస్తూ ఉత్తరువులిచ్చిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. ఈ మండలిలో అనధికార సభ్యులతోపాటు ఆంధ్ర జిల్లాలన్నిటికి చెందిన సాంఘిక, మద్యనిషేధ కార్యకర్తలుకూడ ఉంటారు. మండలిలో ఒక్కొక్క జిల్లాకు ఇద్దరేసి చొప్పున ఈ కార్యకర్తలుంటారు. రాష్ట్ర మద్యనిషేధ సలహామండలివారి అమూల్యమైన సలహాలు ప్రభుత్వానికి అమితంగా తోడ్పడగలవని ఆశించబడుచున్నది.

3. పైలటు పథకం:— మద్యనిషేధ నేరాలను, దొంగసారా కాపును తగ్గించటం కోసం విషయాలు తెలియపరుస్తూ ప్రచారంచేస్తున్న స్వచ్ఛంద సంస్థల

కార్యకర్తల విలువ ప్రభుత్వానికి తెలుసు అందుకనే కృష్ణా జిల్లాలో ఒక పైలటు పథకాన్ని ప్రవేశపెట్టి స్వచ్ఛంద కార్యకర్తల సేవలను వినియోగించుకొనే విషయాన్ని గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

4. నషాబందిలోక కార్యక్షేత్రం:- ప్రజలలో త్రాగుడు అలవాటును మాన్పించేందుకు ప్రచారాన్ని విజయవంతంగా కొనసాగించడం కోసం కొన్ని కేంద్రాలను స్థాపించాలని మద్యనిషేధ సంఘముచేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. ఈ కేంద్రాలను నషాబందీలోక కార్యక్షేత్రాలంటారు. ప్రస్తుతానికివి మద్యపాన నిషేధమింకా అమలులోపెట్టని జిల్లాలలో ప్రారంభించబడతాయి. తక్షణం రెండు కేంద్రాలు నల్గొండలో ఒకటి, హైదరాబాదులోని రాజేంద్రనగరులో ఒకటి ప్రారంభించాలని సంకల్పం.

5. నీరా దుకాణాలు:- నీరా దుకాణాలను నీరా సహకార సంఘాలను కౌలు కివ్వడమే ప్రభుత్వవిధానం. రాష్ట్రమందలి ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం 436 నీరా సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలనింకా ఎక్కువగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నీరా పానీయంగా ప్రజాదరణ పొందాలంటే అది వాడకందార్లకు సులభంగా అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నది. నీరా దుకాణాల సంఖ్య పెరిగితే మాజీ గీత పనివారల ఉద్యోగ పరిస్థితికూడ మెరుగవుతుంది. అయితే నీరా సహకార సంఘాలన్నీ సక్రమంగా పని చేయడంలేదని ప్రభుత్వానికి అనుభవమైంది. కాబట్టి ఈరంగంలో పోటీ ప్రవేశపెడితే పరిస్థితి బాగుపడవచ్చు. అందుకని నీరా దుకాణాలను సంఘాలను కౌలు కివ్వడానికి బదులు వేలం వేసేందుకు ప్రభుత్వమొక పథకాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నది. ఈ చర్యమూలంగా రాబడికూడ అధికం కాగలదని ఆశింపబడుతున్నది. ఈ ఆదనపు రాబడిని మన అభివృద్ధి పథకాలకు, ప్రస్తుత అవాంతర పరిస్థితికి సంబంధించిన ఇతర పథకాలకు వినియోగించుకోవచ్చు. నీరా దుకాణాల సంఖ్యను అధికంచేయడం దీనివల్ల అవసరమవుతుంది.

ఆబ్కారీ :

6. కల్లు దుకాణాలు, సారా దుకాణాల వేలం:- 1961–62లో వేలం వేసిన లేదా కౌలుకిచ్చిన కల్లంగళ్ళ సంఖ్య 5,684 కాగా 1962-63లో వాటి సంఖ్య 5,693 ఆ అంగళ్ళనుంచి కౌళ్ళ రూపంలో వచ్చి ఆదాయం 1961-62 లో రు. 4,26,14,046లు కాగా 1962–63 వచ్చిన ఆదాయం రు. 4,66,17,264లు. అంటే ఆదాయం రు. 40 లక్షలకు కొంచెంపైగా అధికమైంది. దీనికితోడు చెట్లపన్నుమూలంగా రెండుకోట్లకుపైగా రాబడిలభించింది.

7. కల్లు దుకాణాలను గీత పనివారల సహకార సంఘాలను కౌలు కివ్వడం:- లాభదాయకమైన కల్లు దుకాణాలను కౌలు కివ్వడానికి బదులు వేలంవేసినట్లయితే అధిక రాబడులు లభిస్తాయి. కౌలు కివ్వడంవల్ల ఎంతో ఆదాయం నష్టమవు

తోంది అయినప్పటికి ప్రభుత్వం కల్లు దుకాణాలకును గీతపనివారల సహకార సంఘాలకు కౌలుకిచ్చేవిషయంలో ఉదారంగా వ్యవహరిస్తూనే ఉన్నది. 1961-62లో గీతపనివారల సహకార సంఘాలకు 1012 దుకాణాలను కేటాయించబడ్డాయి. 1962-63లో ప్రభుత్వం 300 క్రొత్త దుకాణాలను గీత పనివారల సహకార సంఘాలకు మంజూరు చేసింది కాని 1962-63లో 165 సంఘాలు మాత్రమే రిజిస్టరయ్యాయి.

8. సారా దుకాణాలు:- 1962-63లో మొత్తం 1,792 సారా దుకాణాలను వేలం వేయడం జరిగింది. వాటిమూలంగా రూ. 87,54,923లు ఆదాయం లభించింది. ఇది 1961-62లో వచ్చిన దానికంటె రు. 4,92,550లు ఎక్కువ.

9. హక్కేమాలికానా:-హైదరాబాదు భూమిశిస్తు చట్టంక్రింద, తమ పట్టా భూములలోని పట్టాచెట్లను గీసినందుకు విధించబడే చెట్ల పన్ను మొత్తంలో కొంత భాగాన్ని పొందడానికి పట్టాదార్లు హక్కుకలిగి ఉంటారు. ఈ పైకం చెల్లించడాన్నె హక్కేమాలికానా అంటారు. ఈ విధానం సుదీర్ఘంగా ఉండటంవల్ల ప్రభుత్వం స్థాయీ ఉత్తరువులను సవరించి ఈ విధానాన్ని సులభతరంచేసే విషయాన్ని కొంత కాలంగా పరిశీలిస్తున్నది.

10. గ్యాలనేజి రుసుం : రెక్టిఫైయిడ్ స్పిరిట్ (అల్కహాల్) మీదగ్యాలను ఒక్కొంటికి రూ. 70 లు చొప్పున ఆబ్కారీ సుంకం, డినేచర్డుస్పిరిటు మీద గ్యాలను ఒక్కొంటికి ఒకరూపాయి చొప్పున గ్యాలనేజి రుసుం విధింపబడుతూ వున్నాయి. ఫైనల్ ప్రొడక్టులో ఆల్కహాల్ వుండే మందులు, టాయిలెట్లు సందర్భంలో కేంద్ర చట్టమైన మందుల, టాయిలెట్ల చట్ట నిబంధనల ప్రకారం వాటిలోవుండే ఆల్కహోలు మీద సుంకం విధింపబడుతూవుంది. అయితే తయారీలో అల్కహోలుపోయి ఫైనల్ ప్రొడక్టులో ఎటువంటి జాడ కనపడనప్పుడు, ఈ చట్టం క్రింద సుంకం విధించడానికి వీలుండదు. ఆల్కహోలు వుండనటువంటి వస్తువులవిషయంలో గ్యాలను ఒక్కొంటికి రూ. 70 లు. ఆబ్కారీ సుంకం విధించవచ్చు. ఈ విధంగా గ్యాలనుకు రూ. 70 చొప్పున సుంకం విధించడం మరీ అధికంగా వుందని, రాష్ట్రంలోని పరిశ్రమల అభివృద్ధికే ఆటంకం కలిగించేటట్లు వుందని పారిశ్రామికులు విన్నపాలు పెట్టుకున్నారు. ఆ కారణంగా ప్రభుత్వంవారుసాకల్యంగా పరిశీలనజరిపి పరిశ్రమలలో వినియోగించే ఆల్కహోలువిషయంలో గ్యాలను ఒక్కొంటికి ఒక రూపాయి తగ్గించారు. అయినా ఆంధ్రప్రాంతంలో విధింపబడుతూవున్న రెక్టిఫైడ్ స్పిరిట్ మీద అబ్కారి సుంకం విషయంలోను, ఆల్కహోలు మీది గ్యాలనేజి రుసుం విషయంలోను ఇంకావిన్నపాలు అందుతూనేవున్నాయి. అందువల. పరిశ్రమల్లోవాడే ఆల్కహోలుమీద సుంకాన్ని విధించే విషయాన్ని ఇంకా పరిశీలన జరిపి దీనిమీద తగిన సిఫార్సులు చేయువలసిందిగా ఒక కమిటీ వేయడానికి ప్రభుత్వంవారు నిశ్చయించారు.

11. నల్లమందు వాడకం : నల్లమందు, గంజాయి, భంగు వాడకానికి సంబంధించి ప్రభుత్వ విధానంలో ఎటువంటి మార్పురాలేదు. కాబట్టి వాటివాడకంమీద వుండే నిర్బంధం కొనసాగుతూనేవుంది.

12. ప్రభుత్వ డిస్టిలరీలు : దేశవాళి సారాయి, హైదరాబాదులో తయారయ్యే విదేశీరకం సారాయి తయారుచేయడానికి, సరఫరా చేయడానికి ప్రస్తుతం ఈ శాఖ అజ్మాయిషీలో రెండు ప్రభుత్వ డిస్టిలరీలువున్నాయి. అందులో ఒకటి హైదరాబాదులో నారాయణగూడాలోవున్న ప్రభుత్వ డిస్టిలరీస్, మరొకటి కామారెడ్డిలో వున్న ప్రభుత్వ ఆల్కహాల్ ఫ్యాక్టరీ. ఈ డిస్టిలరీలకు సంబంధించిన పరిపాలన, అజ్మాయిషీలు ఇంతకుముందు డిస్టిలరీస్ డైరెక్టింగ్ బోర్డుక్రింద వుండేవి. అవి 1958 మార్చి లగాయతు రెవిన్యూబోర్డు (ఆబ్కారీ)కు బదిలీ చేయబడ్డాయి. ఆబ్కారీ సూపర్నెంటు హోదాతో వున్న జనరల్ మేనేజరు ఇప్పుడు ఈ రెండు డిస్టిలరీలను నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క డిస్టిలరీలోను అసిస్టెంట్ ఆబ్కారీ సూపర్నెంటు హోదాలో ఒక్కొక్క అసిస్టెంటు మేనేజరు ఉంటారు. వీరు జనరలు మేనేజరుకు తోడ్పడుతుంటారు. 1959–60 లగాయతు ఈ రెండు డిస్టిలరీల ద్వారా వచ్చిన లాభాలు ఈ క్రిందివిధంగా వున్నాయి :—

సంవత్సరం			మొత్తం రూ. లక్షలు.
1959–60	...	...	19
1960–61	...	...	27
1961–62	...	...	29

13. తెలంగాణాలో ఆబ్కారీ బకాయీలు : త్వరితంగా వచ్చిన రాజకీయ మార్పులు, ఆంతరిక కలతలు అనుకూలంకాని ఆర్థికపరిస్థితులు ఇవి ఆబ్కారీ బకాయీలు ఏర్పడ్డానికి గల కొన్ని ముఖ్యకారణాలు. ఈ బకాయీలు 1947–48 (1357 ఫసలీ)లగాయితూ, ఏర్పడజొచ్చాయి. 1959 ప్రారంభంనాటికిఅవి రూ. 3,66,99,000 అయ్యాయి. ఈ బకాయీలలో కొంతభాగం సబబైన కారణాలవల్ల ఏర్పడడంచేత వీటిని వసూలుచేయడంలో ప్రభుత్వంవారు కొన్ని సదుపాయాలను చూపించవలసి వచ్చింది. దండనలు, లేదా కాలు మొత్తాల విషయంలో అర్హమైన సందర్భాలలో రెమిషన్లు ఇవ్వడం, తేలిక వాయిదాలలో చెల్లింపు చేయడానికి సౌకర్యంకలుగజేయడం జరిగింది. ఈ సదుపాయాలు పూర్తిగా వినియోగించు కోబడినాయి. గత రెండు, మూడు సంవత్సరాలుగా ఈ బకాయీలను వసూలు చేసేటందుకు ప్రత్యేక కార్యక్రమం అమలులోవుంది. దీని ఫలితంగా వసూలుచేయదగ్గ ఆబ్కారీ బకాయీల మొత్తం రూ. 2.9 కోట్లకు తగ్గింది.

హైదరాబాదు, మెదక్, నల్గొండ – ఈ మూడు జిల్లాలకు ప్రత్యేక సిబ్బంది మంజూరు చేయబడింది. అక్కడ బకాయీలు చాలవరకు అధికంగా ఉన్నాయి. ఈ క్రింది ముఖ్యమైన చిక్కులకారణంగా వసూళ్ళు త్వరితంగా జరగడంలేదు.

(1) కొన్ని సందర్భాలలో బకాయీలు పది లేక పదిహేను సంవత్సరాల వెనుకటివి.

(2) లెక్కలలోని లోపాలు కారణంగా సరియైన బకాయి మొత్తాలను లెక్క కట్టడంలో కొంత కష్టం కలుగుతున్నవి.

(3) ఆస్తులు అమ్మకంకోసం ప్రకటించబడినప్పుడు, కొన్నిసందర్భాలలో కక్షిదార్లు ప్రథమంలో ఆక్షేపణ అర్జీలతో హాజరవుతారు. కొన్నిసందర్భాలలోఆక్షేపణలు సమంజసంగానే వుంటాయి. చర్యతీసుకొనేలోగా తక్కిన కొంతకాలంగడచిపోతుంది.

(4) తెలంగాణా గ్రామాలలోని ఆస్తులను వేలం వేసినప్పుడు సాధారణంగా వాటికి సాల్వెన్సీ సర్టిఫికేట్లలో నమోదుచేసిన విలువలు రావు.

(5) జంట నగరాలలో భవనాలను సెక్యూరిటీగా పెట్టినప్పుడు, వేలంలోపాట పెట్టడానికి పాటదార్లు ముందుకు రావడంలేదు. అందుచేత రెవిన్యూ వసూలు చట్టం నిబంధనలక్రింద ప్రభుత్వం తరపున ఆ భవనాలను కొనుగోలు చేయవలసిందిగా ప్రభుత్వంవారు ఇటీవలనే కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. అయితే, ఈ బకాయి వసూళ్ళ, పరిస్థితి మెరుగయింది. గత అయిదు, ఆరు సంవత్సరాల బకాయిలు చెప్పుకోతగినంతగా లేవు

14. దొంగసారా : దొంగ సారాను అరికట్టే సమస్య త్వరితంగా తీర్చవలసింది చిక్కులతో కూడుకున్నది కూడాను. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ సమస్య చాలాకాలంగా పీడిస్తూవుంది. మామూలు ఆబ్కారీ, మద్యనిషేధ సిబ్బంది ప్రత్యేక దళాలూ ఈ సమస్యను కొంతవరకు విజయవంతంగా ఎదుర్కొనగలిగాయి. నగరంలోని ధూల్ పేట ప్రాంతంలో కొంతవరకు ఈ సమస్య తరచుగా ఎదుర్కోవలసి వస్తున్నది. దీని విషయంలో ప్రత్యేక చర్యలు తీసికొనబడ్డాయి. అవసరమైన సందర్భాలలో పోలీసు కంట్రోలు రూంనుంచి సాయుధ పోలీసు దళాల సహాయాన్ని కోరవలసిందిగా ఆబ్కారీ సిబ్బందికి ఆదేశాలీయబడ్డాయి. ప్రజలనుండి అవసరమైన సహకారం లభించినట్లయితే ఈ దురాచారాన్ని రూపుమాపవచ్చు. ఆ రూపుమాసిపోతుందని కూడా చెప్పడానికి ఎటువంటి సందేహంలేదు.

NOTE

Administration

ON

Excise and Prohibition Department

OF THE

1962–1963

PROHIBITION

(1) *Prohibition,*—Prohibition is in force in all the districts of the Andhra area excepting in some of the agency tracts, while the Telangana area continues to be wet. The Government do not intend to make any basic change in the present policy for the Abkari year 1963–64 in view of the present National Emergency. Therefore, the Telangana districts will continue to remain wet and will continue to be governed by the Hyderabad Abkari Act. In the prohibition areas, however, the Government intend to take all measures necessary for a stricter enforcement of the prohibition law. The Government have, therefore, under examination a proposal to amend the Prohibition Act prescribing more severe penalties for prohibition offences and for their repetition.

(2) *State Prohibition Advisory Board.*—The Government have taken some measures to associate non-official co-operation in the matter of strict enforcement of prohibition law. As you are aware, the Government have issued orders constituting the Andhra Pradesh State Prohibition Advisory Board which will have on its body be-

isdes non-official members, social and prohibition workers from all the Andhra districts drawn at the rate of two for each district. It is hoped that the valuable advice of the State Prohibition Advisory Board will greatly assist the Government in prohibition matters.

(3) *Pilot Scheme.*—The Government are aware of the value of voluntary agencies and workers engaging themselves in active educative propaganda for reduction of prohibition crime and illicit distillation. With this end in view, the question of introduction of a Pilot Scheme in Krishna district and to associate with it voluntary workers is engaging the attention of Government.

(4) *Nashabandi Loka Karyakshetra.*—Towards a sucessful educative propaganda aimed at weaning away people from the habit of drink, the Government have accepted the recommendations of the Central Prohibition Committee to set up a few centres. The centres will be known as the Nashabandi Loka Karyakshetra and will for the present be started in the districts where prohibition has not yet been introduced. Immediately, it is intended to open two such centres, one at Nalgonda and the other at Rajendran gar, Hyderabad.

(5) *Neera Shops.*—The policy of Government so far with regard to neera shops has been one of leasing these out to the neera co-operative societies. In the Andhra area of the State there are at present 436 neera societies. There has been a great demand for the formation of more societies. Government feel that neera to become a popular beverage, should be with the easy reach of the consumers. The employment position of the ex-tappers would improve if there is an increase in the number of shops. Unfortunately, the experience of Government has been that not all neera co-operative societies are functioning properly. This may, therefore, be remedied if an element

of competition is introduced. In view of this, the Government have, under their active consideration, a scheme to auction neera shops instead of leasing them out to societies. It is expected that this measure would also fetch an additional income to finance our development schemes and other schemes pertaining to the present emergency. This would, therefore, necessitate an increase in the number of shops.

EXCISE

(6) *Auction of Sendhi and Liquor Shops.*—The number of Sendhi Shops auctioned or leased during the year 1962–63 was 5,693 as against 5,684 for the year 1961–62. The total rentals for the year 1962-63 from these shops amounted to Rs. 4,66,17,264 as against the rentals of Rs. 4,26,14,046 in 1961–62, thus resulting in an increase of a little over Rs. 40 lakhs. In addition, tree tax yielded a revenue of over Rs. 2 crores.

(7) *Leasing out Sendhi Shops to Tappers' Co-operative Societies.*—The Government have always been liberal in the matter of leasing out Sendhi Shops to Tappers' Co-operative Societies, in spite of the fact that this involves a loss of a considerable revenue since these remunerative sendhi shops are likely to fetch huge amounts if auctioned instead of being leased. In 1961–62, 1,012 shops were allotted to the tappers' co-operative societies. Government ordered a grant of 300 fresh shops to the tappers' co-operative societies for the year 1962–63. However, only 165 societies were registered in 1962–63.

(8) *Liquor Shops.*—The total number of liquor shops auctioned during the year 1962–63 was 1,792, yielding a rental of Rs. 87,54,923, which figure is an increase by Rs. 4,92,550 over the rentals of the year 1961–62.

(9) *Haq-e-Malikana.*—Under the Hyderabad Land Revenue Act, pattadars are entitled to receive a percentage

of the amount of tree tax levied for tapping of trees for any of the patta trees tapped in their patta lands. The procedure for the payment of this amount which is known as Haq-e-malikana is somewhat elaborate, and the Government have been considering for sometime past the question of amending the Standing Orders so that the procedure could be simplified.

(10) *Gallonage Fees.*—An Excise Duty of Rs. 70 per gallon on rectified spirit (alcohol) and a gallonage fees of one rupee per gallon on denatured spirit are being levied. In the case of medicinal and toilet preparations which contain alcohol in the final product, duty is levied on the alcohol contained in it as per the provisions of the Medicinal and Toilet Preparations Act which is a Central Act. But when the final product does not contain any trace of alcohol, the alcohol being destroyed in the process of manufacture, no levy under the Medicinal and Toilet Preparations Act can be made. Consequently, an excise duty of Rs. 70 per gallon is leviable in respect of goods which do not contain alcohol. There have been representations from the industrial sector that a levy of a duty of Rs. 70 per gallon is too heavy and is likely to retard the industrial progress in the State. The Government have, therefore, after mature consideration, reduced this levy to one rupee per gallon in the case of alcohol used for industrial purposes. Some representations, however, are continuing to be received regarding the excise duty on rectified spirit and gallonage fee on alcohol in Andhra area. The Government have, therefore, decided to appoint a Committee to further examine the question of the levy of duty on industrial alcohol and to make suitable recommendations in this direction.

(11) *Consumption of Opium*:-The Government's policy regarding the consumption of Opium, Ganja and Bhang has not undergone any change and, therefore, the restriction on their consumption will continue.

(12) *Government Distilleries*:-There are at present two Government Distilleries under the control of this department, viz., Government Distilleries, Narayanaguda, Hyderabad and Government Alcohol Factory, Kamareddy, for manufacture and supply of country liquor and Hyderabad made foreign liquor. The administration and control of the Distilleries which was formerly managed by the Distilleries Directing Board was transferred to the Board of Revenue (Excise) in March 1958. Both the Distilleries are now managed by a General Manager in the cadre of an Excise Superintendent. He is assisted by one Assistant Manager (in the cadre of an Assistant Excise Superintendent) at each of Distilleries. The net profits earned by the above two Distilleries from 1959-60 as are follows:—

Year.			Amount.
1959-60	...	...	19 lakhs.
1960-61	...	...	27 lakhs.
1961-62	...	...	29 lakhs.

(13) *Excise arrears in Telangana area* :-Quick political changes, internal disturbances and unfavourable economic conditions were among the few reasons which had contributed to an accumulation of excise arrears. The arrears began to accumulate from the year 1947-48 (1357 Fasli) and stood at Rs. 3,66,99,000 at the beginning of 1959. Since a portion of these arrears came to be accumulated due to reasonable causes, Government had to show certain concessions while collecting the arrears. Concessions wherever necessary in deserving cases penalties or rentals and facility to pay in easy instalments were given and availed of to the fullest extent. For the past two to three years, a special drive for the collection of these arrears has been in operation, and as a result of this the total collectable excise arrears has been reduced to

Rs. 2.9 crores. Special staff has been santioned for the three districts of the Hyderabad, Medak and Nalgonda where the arrears are some what heavy. Some of the main difficulties which are hindering a quiker space of collection are:—

(1) In some cases the arears relate to periods as far back as 10 or 15 years.

(2) Defective accounts have made the assessment of the correct amounts due a little difficult.

(3) Sometimes when properties are actually notified for sale, parties appear for the first time with objection petitions and in some cases the objectiones are found to be genuine and further time is lost before action can be taken.

(4) Properties situated in Telangana villages do not usually fetch in auction the values recorded in the solvency certificates.

(5) In the twin cities where buildings are offered as security, bidders are not always forthcoming at the sales, and Govenment have recently directed the Collectors to purchase buildings as bought in on behalf of Government under the provisions of the Revenue Recovery Act.

The tempo of collection has however improved and the arreas of the last five or six years are negligible.

(14) *Illicit Distillation* :—The problem of takling llicit distillation is both an urgent and a difficult one. This problem which is chronic in certain parts of the State has to some extent been successfuly met by the regular excise and prohibition staff as also the Special Squads in the Dhoolpet area of the city where its occurrence is some what frequent, special measures have been taken and instructions have been issued to the excise staff to indent wherever necessary the services of the armed police parties in the Police Control Room. I have no doubt that given the necessary public co-operation this evil can and will be rooted out.